## రైతుల ప్రయోజనాలే రాష్ట్ర కూటమి ప్రభుత్వం లక్ష్యం

పద్మనాభం, జనవరి 7, ప్రభాతవార్త



ఆరు గాలం కష్టించి ప్రజల ఆకలి తీరుస్తున్న రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తునివలస గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ఎన్ మూర్తి, భీమిలి ఎఎంసి డైరెక్టర్ వి నందిని అన్నారు. బుధవారం తునివలస, నర్సపురం గ్రామాలకి చెందిన 723 మంది రైతులకి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను వారితో పాటు ఆర్ఎస్డిటి కె.శ్రీనివాసరావు అందజేసారు. వారు మాట్లాడుతూ గతంలో పాస్ పుస్తకం పొందడానికి రైతులు కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని, అటువంటి ఇబ్బందులు పడకుండా రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేసిందని వారు అన్నారు. నాయకులు గులమజ్జి మహేష్, ఆర్ఐ శ్యామల విఆర్ఓ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ చైర్మన్‌గా సి.హెచ్.యస్.యన్.రాజు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



అంతర్జాతీయ ఆధ్యాత్మిక, సేవా సంస్థ "ది వరల్డ్ టీచర్ ట్రస్ట్" (జగద్గురుపీఠం) నూతన అధ్యక్షునిగా గత యాభై సంవత్సరాలు గా సామాజిక సేవల నందిస్తున్న సి.హెచ్.యస్. యన్.రాజు (మచిలీ పట్నం) నియమితులయ్యారని ఆ సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు తెలిపారు.1971వ సరాలో ట్రస్టను మాస్టర్ ఇ.కె. స్థాపించారని, భౌగోళి కంగా మాస్టర్ పార్వతీకుమార్ ట్రస్ట్ కార్యక్రమాలను విస్తరింప చేసార న్నారు. జగద్గురుపీఠం జాతీయ సలహా సంఘ సభ్యునిగా, అలాగే మచిలీపట్నం, విశాఖపట్నం బాలభాను విద్యాలయాల అధ్యక్షునిగా, కులపతి బుక్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, జనకులం ఫౌండేషన్ అధ్యక్షునిగా రాజు అనేక సేవలనం దిస్తున్నారు. మాస్టర్ ఇ.కె. శిష్యులలో ప్రముఖులైన రాజు 35 పర్యాయాలు విదేశాలలో పర్యటించార న్నారు. యోగవిద్య, ఆధ్యాత్మిక జ్యోతిషం, ప్రాచీన విజ్ఞానం, సనాతన ధర్మాన్ని దేశ, విదేశాలలో ప్రచారం రాజు ప్రచారం చేస్తున్నారు. మాస్టర్ ఇ.కె విదేశాలలో ఏడు సంవత్సర ములపాటు చేసిల ప్రబోధాలను "ఓవర్ సీస్ మెసేజస్ "పేరిట ఆంగ్లంలో 12 గ్రంథాలను ప్రచురించడంలో ఆయన చేసిన కృషి విశిష్టమైనదని కులపతి బుక్ ట్రస్ కార్యదర్శి చింతలపాటి సత్యదేవ్ పేర్కొన్నారు. ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ అధ్యక్షునిగా నియమితులైన సి.హెచ్. యస్.యన్.రాజు కు సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ చైర్మన్ యన్.వి.యస్.మూర్తి,ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి గురుప్రసాద్,జగద్గురుపీఠం కార్యనిర్వాహక సభ్యులు అజ్జరపు శ్రీనివాస్,బి.ఉషారాణి, పప్పు రవిశంకర్, ఆంధ్రాయూనివర్సిటీ హోమియో వైద్య నిర్వాహకుడు డాక్టర్ జి.ఎ.రామేశ్వర్ ప్రముఖులు తఅభినందనలను తెలిపారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి తుమ్మిడి బ్రదర్స్ స్వర్ణ కానుక

**ప్రతి ఏడాది ఆనవాయితీగా బంగారు ఆభరణం సమర్పణ -రాష్ట్ర వ్యాప్తంగా 50 ఏళ్లు పూర్తి చేసుకుని**

**విశాఖలో 17వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 13.623 గ్రాముల బంగారు హారం అమ్మవారికి బహూకరణ**



విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

లోకపావని, బురుజుపేట శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి విశాఖపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ జగదాంబ తుమ్మిడి బ్రదర్స్ సంస్థ అధినేత తుమ్మిడి రామ్ కుమార్ భక్తిశ్రద్ధ లతో బంగారు హారం అమ్మ వారికి సమర్పించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధినేతలు తుమ్మిడి రామ్ కుమార్, తుమ్మిడి బాబీలు 2,11,724 లక్షల రూపాయల విలువైన 13.623 గ్రాముల బంగారు హారాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె.శోభారాణికి కుటుంబ సమేతంగా పాల్గొని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 50ఏళ్ళు పూర్తి చేసుకున్న తుమ్మిడి బ్రదర్స్ సంస్థ విశాఖలో 17 వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా వారు తమ ఆనవాయితీని కొనసాగిస్తూ, ప్రతి ఏటా జనవరి 7వ తేదీన అమ్మవారికి బంగారు ఆభరణం సమర్పించే క్రమంలో ఈ ఏడాది 13 గ్రాముల 623 మిల్లీగ్రాముల బరువు కలిగిన బంగారు హారాన్ని అమ్మవారికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా తుమ్మిడి రామ్ కుమార్, బాబీ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రతి ఏటా ఈ విధంగా సేవ చేసుకోవడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సుల తో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని వెల్లడించారు. కానుక సమర్పించిన అనంతరం తుమ్మిడి బ్రదర్స్ ప్రతినిధులకు ఆలయ అధికారులు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం చేయగా, ఈఓ శోభారాణి వారికి అమ్మవారి ప్రసా దాలను అందజేశారు. తుమ్మిడి కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా అళ్వార్ దాస్ పబ్లిక్ స్కూల్‌లో వార్షికోత్సవం




(విశాఖపట్నం -ప్రభాతవార్త)

ఎంవీపీ కాలనీలోని ఆళ్వార్ దాస్ పబ్లిక్ 20వ వార్షికోత్సవ వేడుకలు ఆ స్కూల్ ప్రాంగణంలో బుధవారం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వ హించారు. రిదమ్స్ ఆఫ్ ఇండియా అనే అంశంతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలలో భాగంగా విద్యార్థుల తమ నృత్య ప్రదర్శనల ద్వారా భారతదేశపు సాంస్కృతిక వైవిధ్యాన్ని అద్భుతంగా కనబరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. నరేష్ కుమార్ ఒరిగంటి ఛైర్మన్, విశాఖ డెవలప్‌మెంట్ కౌన్సిల్, డా.మురళీ కృష్ణ వొన్న, మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, ఆచార్య వి.కృష్ణ మోహన్ పాల్గొని విద్యార్థులను ఉన్నతంగా తీర్చుదిద్దుతూ, వారిలోని ప్రతిభా నైపుణ్యాలను వెలికితీస్తు స్కూల్ యాజ మాన్యంను ప్రశంసించారు. పాఠశాల సమగ్ర విద్యకు కట్టుబడి ఉన్న విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఆళ్వార్ దాస్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డా.సుంకరి రవీంద్ర, కరస్పాండంట్ డా.ఎస్.విజయ రవీంద్ర పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్ దివ్య దాస్ మార్గదర్శకత్వంలో, ఉపాధ్యాయులు నిర్వహించిన ఈ వేడుకలలో చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారుఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమికి భయం మొదలైంది : జీవివిఎస్ కమలాకర్



విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో పాటు రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత విధించడంతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జీవివిఎస్ కమలాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు నివ్వడం, తొలి నిరసన అనంతపురం జిల్లా, బండ్లపల్లిలో నిర్వహిస్తుండడంతో కూటమి ప్రభుత్వంలో భయం మొదలైందని తెలిపారు ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ కి పరిస్థితి అర్థమై తమ సొంత రాష్ట్రం నుండే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భారీ నిరసన సభలు ప్రారంభించారన్నారు. దీని కారణంగా నష్ట నివారణ చర్యలు మొదలు పెట్టారని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన యాత్రకు అంటూ బయలుదేరుతున్నారని ఆయన చెప్పారు, ఎన్ని యాత్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న అనంతపురం నిరసన సభ తరువాత బీజేపీతో పాటు కూటమిలో ఉన్న టీడీపీ, జనసేనని కూడ ప్రజలు తిప్పి కొడతారని ఆయన అభిప్రాయపడ్డారు.

## మొన్న సీతాంజలి స్కూల్...

### నిన్న జడ్పీ హైస్కూల్ తోటగరువు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మధ్య ఘర్షణలో విద్యార్థికి గాయాలు... విరిగిన పన్ను -పోలీస్ స్టేషన్‌కు చేరిన తగాదా -ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం అంటూ తల్లితండ్రులు ఆందోళన



ఆరిలోవ, జనవరి 7, ప్రభాతవార్త

ఆరిలోవ సీతాంజలి స్కూల్లో టెన్త్ విద్యార్థిపై టీచర్ దాడి చేసిన ఘటన జరిగి ఒకరోజు కాకుండానే మరుసటి రోజే తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడికిపాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తోటగరువు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థుల మధ్య ఘర్షణ పోలీస్ స్టేషన్కు చేరింది. వివరాల్లోకి వెళ్తే... తోట గరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. హేమంత్ అనే విద్యార్థి తన తోటి విద్యార్థి రామచంద్రన్ మధ్య ఘర్షణ జరగడంతో హేమంత్ స్నేహితులైన నలుగురు విద్యార్థులు కలిసి రామ్ చంద్రన్ పై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రామచంద్రన్ తీవ్రంగా గాయపడడంతో పాటు ఆబాలుని పన్ను విరిగిపోయింది. ఈ దాడిని చూసిన తోటి విద్యార్థులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది హుటాహుటిన సంఘటన జరిగిన తరగతి గదికి చేరుకొని గాయాలతో ఉన్న రామచంద్రన్ను విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందజేసి అక్కడ నుండి గీతం డెంటల్ హాస్పిటల్కు రాంప్రసాద్‌ను తరలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని ఈ విషయంపై ఆరిలోవ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో పర్యవేక్షణా లోపం..విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఒకరిపై ఒకరు ఘర్షణకు పాల్పడిన సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు గాని, సిబ్బంది గానీ ఎవరు లేకపోవడం కారణంగానే ఇంతటి ఘర్షణ జరిగిందని తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో ఉపాధ్యాయులు ఉండినట్లయితే ఇంతటి ఘర్షణ జరిగేది కాదని, పిల్లలు ఈ విధంగా ఒకరికి పై ఒకరు దాడికి పాల్పడే వారు కాదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంతో విద్యుత్ చార్జీల భారం నుంచి ప్రజలకు ఊరట



గాజువాక,జనవరి7,ప్రభాతవార్త

గత వైసీపీ పాలనలో ట్రూ అప్ చార్జీల పేరిట ప్రజలపై అడ్డగోలుగా భారం మోపారని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ భారాన్ని పూర్తిగా రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించిందని గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస రావు అన్నారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ పాలనలో ఏటా దాదాపు రూ.10 వేల కోట్ల వరకు విద్యుత్ చార్జీల రూపంలో ప్రజలను దోచుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు చొరవ తీసుకుని ప్రజలపై ఉన్న రూ.5 వేల కోట్ల భారాన్ని రద్దు చేశారని తెలిపారు. జగన్ దుర్మార్గపు నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. భోగాపురం విమానాశ్రయానికి తానే కారణమన్నట్లు వైసీపీ భజన బృందం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు శివప్రసాదరావు, జ్యోతి, పుష్పలత, కణితి సన్యాసమ్మ, శ్వేత, మురళి, ఉషారాణి, హరికృష్ణ, చౌదరి, శివారెడ్డి, నర్సింగ్ పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



ఆరిలోవ, జనవరి 7, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య మానవ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ను బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. వార్డులో ఉన్నటువంటి సమస్యలను మంత్రి నారా లోకేష్‌కు తెలియజేశారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడి చెన్నూరు ప్రసాద్‌కు ఘన సత్కారం



గాజువాక,జనవరి 7,ప్రభాతవార్త

ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నూతన బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు ప్రసాద్‌కు ఘనంగా సత్కరించారు.బుధవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, పలువురు స్నేహితులు, బంధువులు ఆయనకు శాలువ కప్పి పుష్ప గుచ్చానిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నూరు ప్రసాద్ మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, పాత గాజువాక మండలం అధ్యక్షురాలు దీనంకొండ పావని, జనరల్ సెక్రెటరీ మొసలకంటి సంతోష్‌తో పాటు బి.గణపతీరాజు, కే.నాని, రెడ్డిపల్లి శ్రీను, పెదిరెడ్ల వెంకటేష్, బొర్రా స్వామి, పాతురు శ్రీను, కే.రమ్య, లక్ష్మీ ౄ, నైమిష తదితరులు పాల్గొన్నారు.

## చాకచక్యంగా మిస్సింగ్ కేసులను ఛేదించిన టూటౌన్ పోలీసులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

మిస్సింగ్ కేసులను ఛేదించి టూటౌన్ పోలీసులు శభాష్ అనిపించుకుంటున్నారు. అదృశ్యమైన ముగ్గురు యువతుల కేసులను గంటల వ్యవధిలోనే ఛేధించినందుకు గాను విశాఖ టూటౌన్ పోలీసులను సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళ్తే బానోజీ నగర్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక జనవరి రెండోతేదీ తల్లిదండ్రులకు చెప్పా పెట్టకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. కొబ్బరితోటకు చెందిన లండా స్వప్న, కల్లుపాకలకు చెందిన బొందల భవాని సాయి అదృశ్యమైనట్టు కూడా ఫిర్యాదులు అందాయి. సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ 01 మణికంఠ చందోలు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కే.లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోచేసి, గాలింపు చర్యలు చేపట్టారు. సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో మొబైల్ సిగ్నల్స్ ట్రేసింగ్ ద్వారా టూటౌన్ ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ నారాయణ లు మూడు కేసులను చాకచక్యంగా ఛేదించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సీఐ ఎర్రంనాయుడు బుధవారం మీడియాకు తెలిపారు. ఈ మూడు కేసులలో మైనర్ మహిళను రాజంలో ఉన్నట్టు గుర్తించామని, లండా స్వప్నను అనకాపల్లి, బొందల భవాని సాయిను గాజువాక ప్రాంతంలో ఉన్నట్టు గుర్తించామని సీఐ తెలిపారు. వీరు ముగ్గురు ఇంట్లో తగాదాలు, తల్లిదండ్రుల మందలించడంతో ఇంటిని వీడి వెళ్లినట్టు దర్యాప్తులో తేలిందని సీఐ ఎర్రం నాయుడు పేర్కొన్నారు. యువతలను తల్లిదండ్రులకు అప్పగించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి ఇతర ఉన్నతాధికారులు సీఐ ఎర్రం నాయుడు, ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ నారాయణ లను ప్రత్యేకంగా అభినందించారు.



## విశాఖ జిల్లా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా పదాధికారుల నియామకం



మాధవధార, జనవరి 07, ప్రభాతవార్త)

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగళి గోపి శ్రీనివాస్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా పదాధికారుల నియామక ప్రక్రియ కొనసాగు తున్నాయి. మంగళవారం విశాఖ జిల్లాలో విశాఖ బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రోణంకి విజయ్ చంద్రుడు అధ్యక్షతన నూతన ఓబిసి మోర్చా జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంటరీ బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు పాల్గొని ఓబిసి మోర్చా నూతన పదాధికారులకు నియామక పత్రాలు అందజేశారు.పరశురాం రాజు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి పాటుపడుతూ ప్రజల యొక్క సమస్యలపై అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారించాలన్నారు.ఏపీ బిజెపి ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటుభుక్త శ్రీనివాస్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఏపీ బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అప్పలచారి, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన పైడిరాజు, ఉత్తరంధ్ర ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జి చిన్నం నాయుడు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా చెన్నూరు ప్రసాద్

గాజువాక,జనవరి 7,ప్రభాతవార్త



ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా జీవీఎంసీ 70వ వార్డు చెట్టివానిపాలెం గ్రామానికి చెందిన చెన్నూరు ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన జిల్లాఓబీసీ మోర్చా పాతాధికారుల సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పరశురామ్ రాజు నియామక పత్రం అందజేశారు. ఆయనకు పార్టీ శ్రేణులు, పలువురు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, పాత గాజువాక మండలం అధ్యక్షురాలు దీనంకొండ పావని, జనరల్ సెక్రెటరీ మొసలకంటి సంతోష్‌తో పాటు బి.గణపతీరాజు, కే.నాని, రెడ్డిపల్లి శ్రీను, పెదిరెడ్ల వెంకటేష్, బొర్రా స్వామి, పాతురు శ్రీను, కే.రమ్య, లక్ష్మీ ౄ, నైమిష తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నూరు ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ వర్గాల అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెన్నూరు ప్రసాద్ తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ యువత సివిల్ సర్వీసుల్లో మెరవాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

**రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**-రుషికొండ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత సివిల్స్ శిక్షణా శిబిరం ప్రారంభం**

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త




ఎస్సీ, ఎస్టీ యువత సివిల్ సర్వీసుల్లో మెరవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష అని, దానిలో భాగంగా రూ.4.22 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో మూడు కేంద్రాల్లో ఉచిత సివిల్స్ కోచింగ్ కేంద్రాలను అందు బాటులోకి తీసుకొచ్చామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఇప్పటికే తిరుపతి, విజయవాడ కేంద్రాల్లో తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. బుధవారం రుషికొండ అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో నూతనంగా ప్రవేశపెట్టిన సివిల్స్ ఉచిత కోచింగ్ సెంటర్ను ప్రారంభించిన ఆమె ఈ మేరకు మాట్లాడారు. అట్టడుగు వర్గాల వారిని అభ్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, దానిలో భాగంగా ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో రూ.1,300 కోట్లు వెచ్చించి రోడ్లు వేశామని, ఫీడర్ అంబులెన్స్ లను ప్రవేశపెట్టామని, గిరిజన నియోజకవర్గ కేంద్రాల్లో ఆధునిక వసతులతో కూడిన 100 పడకల ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సంకల్పంతో గిరిజన విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి రీజియన్లలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా అట్టడుగు వర్గాల విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఒక్కో కేంద్రంలో 100 చొప్పున మొత్తం 340 మందికి ఉచిత కోచింగ్‌తో పాటు వసతి, స్టడీ మెటీరియల్, నాణ్యమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి పరీక్ష ద్వారా ఎంపిక చేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థుల సన్నద్ధతను మెరుగుపర్చేందుకు మాక్ టెస్టులు, లైబ్రరీ, అనుభవజ్ఞులైన మెంటార్ల మార్గదర్శనం వంటి అన్ని సదుపాయాలను ఒకేచోట కల్పిస్తున్నామని చెప్పారు. చదువు ద్వారానే అనుకున్న అభివృద్ధి, ఆశించిన పురోగతి సాధ్యమవుతుందని, శిక్షణకు ఎంపికైన విద్యార్థులంతా సమయాన్ని సద్వినియోగం చేసుకొని, అవకాశాలను వినియోగించుకొని ఉత్తమ స్థానాలకు చేరుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మొబైల్ ఫోన్ ను అనవసరంగా ఉపయోగించవద్దని, సమయం వృథా చేసుకోవద్దని హితవు పలికారు. తన కుమార్తె మెడిషన్ చదువుతోందని, కుమారుడు సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్నాడని ప్రసంగంలో భాగంగా మంత్రి పేర్కొన్నారు. తన మాదిరిగానే మిగతా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను తగిన విధంగా ప్రోత్సహించాలని, ఆడపిల్ల విషయంలో ఎప్పుడు పెళ్లి చేసేద్దామా అని కాకుండా.. జీవితంలో స్థిరపడేలా సహకారం అందించాలని హితవు పలికారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, శరత్ చంద్ర ఐఏఎస్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శరత్ చంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉత్తేజపరుస్తూ ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి చేరుకోవచ్చని స్పష్టం చేశారు. తాము కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాకే ఈ స్థాయికి చేరుకున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా యలమంచలి, విజయనగరం, పాడేరు ప్రాంతాలకు చెందిన జ్యోతి, సోమశేఖర్, తౌడమ్మ స్ఫూర్తిదాయక సందేశం అందించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే ఉచితంగా సివిల్స్ కోసం కోచింగ్ తీసుకోగలుగుతున్నామని ధన్యవాదాలు తెలిపారు. అభ్యర్థులందరకీ మంత్రి చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు.కార్యక్రమంలో అంబేద్కర్ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ గ్రేస్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె.రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేశ్, ఇతర అధికారులు, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి చిట్టిబాబును కలిసిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) చిట్టిబాబును స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్‌సిఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఏసిపికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో ఎస్‌సిఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎన్. నాయుడు తదితర అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. నగరంలో మీడియా పాత్ర, ప్రజా సమస్యలపై వార్తా కథనాల ప్రాధాన్యత, పోలీస్–మీడియా సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.ఈ సందర్భంగా ఏసిపి చిట్టిబాబు మాట్లాడుతూ"సమాజ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజలకు వాస్తవాలను నిష్పక్షపాతంగా తెలియజేయడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయం. పోలీస్ శాఖకు, మీడియాకు మధ్య సత్సంబంధాలు ఉంటే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతాం. శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం ఎంతో అవసరం. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ శాఖ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ సమాజహితానికి తోడ్పడే విధంగా పనిచేస్తామని తెలిపారు.

ong-6_ong-6.qxd 1/8/2026 12:23 AM Page 1






# ఏజెన్సీలో పెరిగిన చలి తీవ్రత: జి.మాడుగులలో 2.7 డిగ్రీల ఉష్ణోగ్రత

**పాడేరు,జనవరి 7, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువైంది. అంతేకాకుండా చలిగాలులు వీస్తూ మన్యంలో ఉన్న ప్రజలను గజ గజ వణికిస్తోంది. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా ఉష్ణోగ్రత తగ్గిపోతూ చలి తీవ్రత పెరగటంతో చలికి ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. ఉదయం 10 గంటల వరకు ఏజెన్సీలో సూర్యుడు కనిపించటం లేదు. ప్రతి రోజు సాయంత్రం నాలుగు అయిందంటే చాలు చలి ప్రారంభం అయి మరుసటి రోజు ఉదయం వరకు ఎముకలు కొరికే చలి వేస్తూ ఉండటంతో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ ప్రజలు చలికి తట్టుకోలేక స్వెట్టరులు, జరికెనీలు, మంకీ టోపీలు ధరించి రోజు వారి పనులు చేసుకుంటున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఈ సీజన్ లో సాహసమేనని చెప్పాలి. బయటకు వస్తె చలికి శరీరం అంతా చల్లగా అవుతూ చేతి వేళ్ళు తిమ్మిర్లు ఎక్కుతున్నాయి. .స్కూల్ కు వెళ్ళే విద్యార్థులు చలి లో నే వణుకుతూ స్కూల్స్ వెళుతున్నారు. మంచు రాత్రి 12 గంటలు దాటిందంటే మంచు పొగ కురుస్తుండటంతో వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. తెల్లవారిన కూడా మంచు కురుస్తుండటంతో రోడ్డు క్లియరెన్స్ లేక లైట్లు వేసుకుంటూ వాహనాలు నడిపే పరిస్థితి ఏజెన్సీలో ఏర్పడింది. ఏజెన్సీలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత తగ్గటంతో చలి తీవ్రత ఎక్కువ ఉంది. మన్యాన్ని మంచు ప్రతి రోజు కమ్మేస్తూ ఉండ టంతో





ఎటుచూసినా మంచు కమ్మేసిన దృశ్యాలు దర్శనం ఇస్తున్నాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో రాత్రి అయితే చాలు ఏజెన్సీలో ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకుంటూ ప్రజలు ఉప సమానం పొందుతూ కనిపిస్తున్నారు. చలి కాలంతో మంచు కురుస్తూ ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. జిల్లా లో ప్రముఖంగా ఉన్న అరకు ప్రకృతి అందాలు, రైల్వే లైన్. బొర్రా. గుహలు మంచు అందాలతో పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి. పొగమంచు మన్యాన్ని కమ్మేస్తు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. సింగిల్ డిజిట్ కు పడిపోయిన ఉష్ణోగ్రత: అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ లో నమోదు అయిన ఉష్ణోగ్రత ఈ విధంగా ఉన్నాయి. పాడేరు 4.4డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా ,మినుములూరు 3.6 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయింది. అరకువేలీ 3..6 డిగ్రీలు ఉష్ణోగ్రత, చింతపల్లి 6 డిగ్రీలు ఉష్ణోగ్రత, జి.మాడుగుల 2.7అత్యల్పగా ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఆ మండల వాసులు చలికి గజ గజ వణుకు తున్నారు. హుకుంపేట 6.4డిగ్రీలు ఉష్ణోగ్ర తనమోదు కాగా పెదబయలు 5.5డిగ్రీల ఉష్ణోగ్రత బుధవారం పాడేరు ఏజెన్సీ లో నమోదు కాగా పోలవరం జిల్లా మారేడిమిల్లి లో 9.7 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి. ఏదిఏమైనా రానున్న రోజుల్లో ఏజెన్సీలో చలి తీవ్రత మరింత పెరిగి ప్రజలను చలి మరింతగా ఇబ్బంది పెట్టే అవకాశాలు ఉన్నట్టు స్పష్టం అవుతుంది.

## వంజంగి రిసార్ట్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే చట్టపరంగా కఠినమైన చర్యలు: పాడేరు డీఎస్పీ అభిషేక్ హెచ్చరిక

**పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త**



పాడేరు డీఎస్పీ అర్. అభిషేక్ వంజంగిలో గల రిసార్ట్స్ ఓనర్స్ యజమానులతో బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అభిషేక్ మాట్లాడుతూ రిసార్ట్స్ లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే రిసార్ట్ యజమానిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా రిసార్ట్స్‌లో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేసారు. రిసార్ట్ కి వచ్చిన వారి పూర్తి వివరాలు, ఆధార్ కార్డు తీసుకువాలని డీఎస్పీ సూచించారు. మద్యం అమ్మటం కానీ బహిరంగా సేవించటం వంటివి చేయరాదన్నారు. అలాగే పర్యాటకు లతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. రిసార్ట్ యజమానులు నిబంధనలు ప్రకారమే నిర్వహణ చేయాలని ఇకపై వంజంగి రిసార్ట్స్ పోలీసులు నిఘా ఉంటుందని డీఎస్పీ అభిషేక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాడేరు సిఐ దీనబందు పాల్గొన్నారు.

## జిసిసి డ్రైవర్ల ఈపీఎఫ్ సంస్థ ద్వారా చెల్లించేలా న్యాయం చేయండి

**- అరకు జిసిసి బ్రాంచి డ్రైవర్ల వినతి**

**అరకులోయ, జనవరి 7, ప్రభాతవార్త**



గిరిజన సహకార సంస్థ డ్రైవర్లకు సంబంధించిన ఈ పి ఎఫ్ ను సంస్థ ద్వారా చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని అరకులోయ జిసిసి బ్రాంచి డ్రైవర్లు మొద్దు, నూకరాజు, కొండబాబు లు విజ్ఞప్తి చేశారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా తమకు సంబంధించిన ఈపీఎఫ్ సంస్థ చెల్లించడం లేదని , దీనివల్ల తాము పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. గతంలో మాదిరిగానే తమ డ్రైవర్లకు సంబంధించిన ఈపీఎఫ్ ను జి సి సి సంస్థ ద్వారా చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అల్లూరి జిల్లాలో మొత్తం ఎనిమిది మంది డ్రైవర్లు జిసిసి బ్రాంచ్ ల్లో పనిచేస్తున్నారని, మొన్నటి వరకు తమ సంస్థ ద్వారానే డ్రైవర్లు, హమాలీలు ఈపీఎఫ్ ను చెల్లించామని , ప్రస్తుతం సివిల్ సప్లై లో కలిసిపోవడంతో మాకు సంబంధించిన ఈపీఎఫ్ లు సంస్థ కట్టడం లేదని వివరించారు. దీని వలన తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ పై సానుకూలంగా స్పందించి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇదే విషయమే జిసిసి ఎండి దృష్టికి సమస్యను తీసుకువెళ్లామని ఇందుకు స్పందించిన ఎండి డ్రైవర్లకు న్యాయం చేస్తామని హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే కిందిస్థాయి అధికారులు మాత్రం తమ సమస్యను పరిష్కరించడానికి ముగ్గు చూపడం లేదని ఆవేదన వ్యక్తం. ఇప్పటికైనా జిసిసి సంస్థ ఉన్నతాధికారులు స్పందించి అల్లూరి జిల్లా లో 11 బ్రాంచ్ లో పనిచేస్తున్న డ్రైవర్ల కు చెందిన సమస్యను పరిష్కరించి, ఈపీఎఫ్ ను జిసిసి సంస్థ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త**



పల్లెల అభివృద్దే ప్రభుత్వ ద్యేయమని పాడేరు పీఏసి ఎస్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ (బుజ్జి) అన్నారు. వంట్లమామిడి పంచాయతీ కొత్త పొలం గ్రామంలో రాజముద్ర గల పట్టాదారు పాసుపుస్తకాలు బుధవారం పంపిణీ చేసారు. గత ప్రభుత్వం భూ హక్కుదారుని ఫోటో తొలగించి ముఖ్యమంత్రి జగన్ ఫోటో వేసుకున్నారని అందువల్లే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తం అయిందన్నారు. ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చే ఇచ్చిన హామీకి కట్టుబడి రాజముద్ర గల పాసుపుస్తకాలు రైతు ఫోటోతో అందిస్తామని చెప్పింది చెప్పినట్లుగా ఇస్తున్నారన్నారు. ప్రజల విశ్వాసాన్ని ఈ ప్రభుత్వం పొందిందని పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకే ప్రజా పాలన సాగిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని చెప్పారు. ఈరోజు పల్లె పండగ కార్యక్రమం ద్వారా గగిరిజన ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, పి ఎ సి హెచ్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ, మాజీ ఎంపీపీ సోనారి రమణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లంగి సుబ్బలక్ష్మి, ఎంపిటిసి తోకల ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు మర్లమణి, స్థానిక పీసా కమిటీ ఉపాధ్యక్షులు వంతల చిట్టిబాబు, రీ సర్వే డిటి చంద్రరావు, వీఆర్వో కొండమ్మ, గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ పనులు ప్రారంభించాలి ఏ. పి. ఓ శ్రీనివాస్

**రాజవొమ్మంగి, జనవరి 07, ప్రభాతవార్త**



ఈనెల 13 తేదీ లోపు పల్లె పండుగ లో గుర్తించిన పనులను ప్రారంభించాలని ఏ. పి. ఓ శ్రీనివాస్ అన్నారు. రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం బుధవారం జరిగింది. ఈసందర్భంగా ఏ. పి. ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకొన్న కుటుంబాల్లో నిరుద్యోగులు ఉంటే వారికి స్వయం ఉపాధికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏ. పి. ఓ శ్రీనివాస్ అన్నారు. ఉపాధిహామీ పనులు చేస్తూ 10 వతరగతి, ఇంటర్, ఇంకా చదువుకున్న వారికి 60 రోజులు పూర్తి అయితే కుట్టుమిషను, కంప్యూటర్, ఇలా అన్ని రకాల పనుల్లో మూడు నెలలు పాటు రోజుకు రూ. 307 లు, భోజన వసతులు కూడా ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిరక్షయరాస్యులను గుర్తించి వివరాలను ఇవ్వాలన్నారు. 2026 27 సం.లో భాగంగా జీడిమామిడి, ఉద్యాన పంటల సాగు చేపట్టే వారి వివరాలను నమోదు చేసి అందించా లన్నారు. ఉపాధిహామీ వేతనాదారుల సంఖ్యను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో జె.ఈ ఈ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్. తులసి, సి. హెచ్. రాజబాబు, కె. లోవకుమారి, కె. వీరవరలక్ష్మీ, పి. అర్జున్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## 104 కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

**- నిరసనగా కొవ్వొత్తులతో పాడేరులో నిరసన ర్యాలీ**

**పాడేరు,జనవరి7, ప్రభాతవార్త:**



104 కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాడేరు లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమనికి అధ్యక్ష, కార్యదర్శిలు సూర్యనారాయ ణనాయుడు, సిద్దు గణపతి, అజిత్ ఆధ్వర్యంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి. సుందరరావు, మెడికల్ హెల్త్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి. నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 104 సేవలను నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం యొక్క తీరును నిరసిస్తూ మేము చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఆంధ్రప్రదేశ్లో 104 కాంట్రాక్ట్ దక్కించుకున్నప్పటి నుండి ఈ ఏడు నెలల్లో కార్మికులను పూర్తిగా దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కారణాల వలన కార్మికులలో అసంతృప్తి పెరుగుతున్నదన్నారు. జీఓ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, అలాగే ఐదు సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు స్లాబ్ సిస్టం అమలు చేయాలని తగ్గించించిన వాటిమి పునరుద్దరించాలని ఉన్నతధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా, మెడికల్ హెల్త్, ఆర్టీసీ, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, స్కూల్ వర్కర్స్, కార్మికులు రాజ్ కుమార్, శివ, రేణుక,, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వాల్మీకి కులధృవ పత్రం జారీచేయాలి

**: ఆదివాసీ గిరిజన సంఘం**

**పాడేరు, జనవరి 7, ప్రభాతవార్త;**



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో ఆదివాసీ వాల్మీకి (ఎస్టీ) కుల ధృవపత్రం కోసం ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి వాల్మీకి బోయ పేరుతో కుల ధృవపత్రం జారీ చేయబడుతోంది. ఇది ఆదివాసీ వాల్మీకి సమాజానికి చేస్తున్న తీవ్రమైన అన్యాయం మాత్రమే కాకుండా, ఆదివాసీల సాంస్కృతిక గుర్తింపును కించపరచే సాంకేతిక లోపమని ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే సరిదిద్ది, ఆదివాసీ వాల్మీకి పేరుతోనే కుల ధృవపత్రం జారీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేసారు. గతంలో ఇటువంటి అన్యాయాలపై ఆదివాసీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారని ఆ ఉద్యమాల ఫలితంగా కొన్ని సవరణలు జరిగినా, ఇప్పుడు మళ్లీ ఇదే తంతు పునరావృతమవుతుండటం రాజకీయ లబ్ధి కోసం పాలకులు కుట్రలో భాగమని ఈ సాంకేతిక లోపాలు మరియు విధానపరమైన లోపాలు ఆదివాసీ సమాజం యొక్క రాజ్యాంగ హక్కులను హరించడమే కాకుండా, వారి గుర్తింపును అపహాస్యం చేస్తున్నాయని ఇటువంటి చర్యలు ఆదివాసీల ఐక్యతను దెబ్బతీసి, వారి ఉద్యమ శక్తిని బలహీనపరచే ప్రయత్నాలుగా భావిస్తున్నామని ఈ నేపథ్యంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ ఈ సాంకేతిక లోపాన్ని, దాని వెనుక ఉన్న ఉద్దేశాలను తీవ్రంగా ఖండిస్తోందని ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి, ఆదివాసీ వాల్మీకి సమాజానికి చెందిన సర్టిఫికెట్లు ఎస్టీ వాల్మీకి తెగ పేరుతో జారీ చేయాలని ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత చలి దుప్పట్లు పంపిణి

**అరకలోయ, జనవరి 7, ప్రభాతవార్త**



అరకులోయ పివిటిజి (ఏ.పి ఆర్ పి వి టీజీ స్కూల్.) మరియు ఏ పి ఆర్ బాలుర కళాశాల లో బుధవారం చిన్న జీయర్ స్వామి సహకారంతో, వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎం. వర్మ, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర చేతుల మీదుగా 800 మంది గిరిజన విద్యార్థులకు ఉచిత చలి దుప్పట్లు పంపిణీ చేసారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వర్మ మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీ లో వికాస్ తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో 5 వేల చలి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. సంస్థ అధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు కూడా అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలు ఎక్కడ సంభవించిన అక్కడ వికాస్ తరంగిణి సంస్థ పనిచేస్తుందని తెలిపారు. పాడేరు ఏజెన్సీలో ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉందని ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి మేరకు సుమారు 3 వేలకు పైగా చలి దుప్పట్లు ఆదివాసి ప్రాంతాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, జిల్లా, మన్యం, పార్వతీ పురం, అనకాపల్లి జిల్లాలో చినజీయర్ స్వామి సహాయ సహకారంతో 10.వేల దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ విస్తృతమైన చలి గాలులు వీస్తున్న పరిస్థితులో గిరిజన సంఘం వినతి మన్నించి చలి దుప్పట్లు ఉచితంగా అందించిన వికాసతరంగిణి సంస్థ కి ఆయన ఈ సందర్భంగా ధన్య వాదములు తెలిపారు. భవిష్యత్‌లో ఏజెన్సీలో ఆదివాసులకు మరింత సేవలు అందించాడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఆర్ పివిటీజీ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ సి హెచ్ రమణ, కళాశాల ప్రిన్సిపల్ జి. రామకృష్ణ, గిరిజన సంఘం నాయకులు కె. రామారావు, బి. దశరథ్. ఎస్.ఫ్ ఐ మండలకార్యదర్శి ఎస్.ఐసు బాబు, సిఐటియు మండల కార్యదర్శి జి. భగత్ రామ్, కళాశాల అధ్యాపకులు చందు పాడల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా అభివృద్ధికి సహకారం కోరిన ఎమ్మెల్యే శిరీష

**- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రంప ఎమ్మెల్యే శిరీషదేవి**

**రంపచోడవరం జనవరి 7 ప్రభాతవార్త**



పోలవరం జిల్లా ఏర్పాటు చేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కి రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల సమీక్షకు బుధవారం విచ్చేసిన ముఖ్యమంత్రి ని ఆమె మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నూతనంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పునరావాస మరియు ప్యాకేజి పై విన్నవించారు. మా పోలవరం జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విన్నవించారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

## ఏకలవ్యలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**గూడెం కొత్తవీధి జనవరి 7 (ప్రభాతవార్త)**



కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ మై భారత్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు గూడెం కొత్తవీధి ఏకలవ్య పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని తమ యొక్క ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వి రమణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాదు క్రీడల్లో కూడా ముందుండాలని క్రీడల ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డియర్ ఫౌండేషన్ అధినేత రంజిత్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుగురుపై బైండో వర్ కేసులు.. ఎస్.ఐ. చినబాబు

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**



జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సారా ఎక్సైజ్ కేసులలో పాల్గొన్న 6 మందిని గుర్తించి వారిని బౌండ్‌ఓవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ చినబాబు బుధవారం తెలిపారు. అనంతరం వారిని రాజవొమ్మంగి మండల మేజిస్ట్రేట్ కోర్టులో తహసీల్దారు ముందు హాజరు పర్చామన్నారు. భవిష్యత్తులో సారా లేదా ఎక్సైజ్ కేసులలో మళ్లీ పాల్గొంటే, నిర్ణయించిన బౌండ్‌ఓవర్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు.. అక్రమ సారా తయారీ, రవాణా, విక్రయాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ప్రజలకు ఎస్. ఐ తెలియజేస్తున్నారు.

## గసబలో విబిజిరామ్‌జి గ్రామసభ

**డుంబ్రిగూడ: జనవరి:07: (ప్రభాతవార్త)**




మండలంలోని గసబ పంచాయతీలోని ఉపాధి హామీ పథకం మండల ఏపీఓ సంఘం నాయుడు ఆధ్వర్యంలో వి బి జి రామ్ జి గ్రామసభ జరిగింది. ఆ గ్రామ పంచాయతీ పాలక వర్గం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంకు బదులుగా వికాషిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ గ్రామీణ ఫథకం చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడాని తీవ్రంగా వ్యతిరేకించిన గసబ పంచాయతీ పాలకవర్గం సభ్యులు. ఆ పంచాయతీ సెక్రటరీ కొర్రా. గురుమూర్తి కి వినతిపత్రం అందజేసిన అనంతరం సర్పంచ్ పాంగి. సునీత, ఎంపిటీసి సభ్యులు వంతాల. జెమ్మ.లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం తగదని చెప్పారు. అలాగే ఉపాధి హామి పథకం మొత్తం బడ్జెట్ కేంద్ర ప్రభుత్వమే భరించాలనీ చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూను కోవడానికి ప్రయత్నం చేస్తోందనీ తెలిపారు. సకాలంలో ఉపాధి కూలీల వేతనాలు మంజూరు చేయాలనీవారు డిమాండ్ చేశారు. ఉపాధి కూలి వేతనం 350రూపాయలు పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, వార్డు సభ్యులు సత్యనారాయణ కృష్ణ, హరి, పీసా కార్యదర్శి ఉపాధ్యక్షులు హరి, రామోజీరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛలో ప్రజల భాగస్వామ్యం అవసరం:ఎండిఓ

**అడ్డతీగల జనవరి 7 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అడ్డతీగల మండల ఎంపీడీవో ఏవివి కుమార్ అన్నారు. ప్రతి గ్రామంలో చెత్త లేకుండా పరిశుభ్రత సాధించి, పండుగ వాతావరణాన్ని అందరికీ అనుకూలంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అడ్డతీగల గ్రామంలో ప్రధాన రోడ్లపై చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవిక మిషన్ (గ్రామీణ)–వీబీ జీ ర్యామ్ జీ సిబ్బందితో ఎంపీడీవో వారంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. లేబర్ రిపోర్ట్ ఆశించిన స్థాయిలో పెరగడం లేదని పేర్కొంటూ, యుక్తధరా ద్వారా పనులను గుర్తించి రానున్న కాలంలో రిపోర్ట్ పెంచాలని సూచించారు. వేతనాలు నాలుగు వారాల వరకు శ్రామికుల ఖాతాలకు జమ అయినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతకు"ఉన్నతి కార్యక్రమం ద్వారా శిక్షణ అందించేందుకు వారి వివరాలు అందజేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి కల్పించడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగతి లేని సిబ్బందిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించారు. సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అరకువేలి గిరిజన మ్యూజియం వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాప్ లకు దరఖాస్తులు ఆహ్వానం

**పాడేరు,జనవరి7, ప్రభాతవార్త**



పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఏ పరిధిలో గల అరకువేలి గిరిజన మ్యూజియం వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాప్ లకు అద్దెకు ఇచ్చుటకు స్థానిక నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీపూజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియమ నిబంధనలు అరకువేలి మండలంలో గల నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 21 సంవత్సరాలు నిండి ఉండాలని, ప్రతి నెల 5వ తేదినాటికి క్రమం తప్పకుండ అద్దె చెల్లించాలన్నారు. తప్పనిసరిగా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు దారుడికి జామీనదారుడుగా ఉండాలని పీఓ స్పష్టం చేసారు. ధరఖాస్తు చేసుకొనే అభ్యర్థి ధరఖాస్తు తో పాటు ఒక లక్ష రూపాయలు బ్యాంకు డిమాండ్ డ్రాఫుట్ (డిడి) ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఎంపిక కాని అభ్యర్థి యొక్క డిమాండ్ డ్రాఫుట్ (డిడి) తిరిగి ఇవ్వబడుతుందన్నారు. అర్హతలు కలిగి నియమ నిబంధనలను అంగీకరించిన అభ్యర్థులు ఈ నెల 7వ తేదీ నుండి 19 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల ఎంపిక 20 వ తేదీన లాటరీ పద్ధతి లో ఎంపిక చేయడం జరుగుతుందని పీఓ శ్రీ పూజ తెలిపారు. ధరఖాస్తులు పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐ.టి.డి.ఎ నందు సమర్పించాలని ఒక అభ్యర్థి ఒక ధరఖాస్తు మాత్రమే చేసుకోవాలన్నారు. ఈ అవకాశమును అరకువేలి మండలంలో గల నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు వినియోగించుకోవాలను పీఓ కోరారు.

## ఇంజరి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆర్డీవో విచారణ

**పాడేరు,జనవరి7, ప్రభాతవార్త:**



పెదబయలు మండలం ఇంజరి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు విచారణ వేగవంతమైందని ఇంచార్జ్ ఆర్డిఓ ఎం. లోకేశ్వర రావు బుధవారం పెదబయలు ఎంపీడీవో కార్యాలయంలో విచారణాధికారిగా హాజరయ్యారు. గత కొంతకాలంగా ఇంజరి పంచాయతీకి చెందిన నిధులు పక్కదారి పట్టాయని, రికార్డుల్లో చూపిన పనులకు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు పొంతన లేదని వచ్చిన ఫిర్యాదులపై ఆర్డీవో లోతుగా విచారించారు. పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బందిని పిలిపించి నిధుల వ్యయం, నగదు ఉపసంహరణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణలో తేలిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పంచాయతీ నిధులపై ఉన్నతాధికారులు నేరుగా విచారణకు దిగడంతో మండలంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణ నిమిత్తం క్షేత్ర స్థాయిలో ఎం బుక్ ల ఆధారంగా 2022 2024 సంవత్సరం లలో జరిపిన పనుల వివరాలను తీసుకొని, ఆ సమయంలో పనిచేసిన అప్పటి జేఈలను కూడా విచారణ జరవలసి ఉందన్నారు.

## మంత్రి నారాలోకేష్‌ను కలిసిన కిడారీ శ్రావణ్ కుమార్

**పాడేరు, జనవరి 7, ప్రభాతవార్త**



కోర్టు వ్యవహారం పై విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరిద్దరూ మాట్లాడారు.

vsp - 11_vsp - 11.qxd 1/8/2026 12:23 AM Page 1






## విద్యుత్ వినియోగంలో భద్రతా నియమాలు పాటించాలి

**మాకవరపాలెం జనవరి 7 ప్రభాతవార్త :** విద్యుత్తు వినియోగంలో రైతులు, గృహ వినియోగదారులు భద్రత విషయంలో నియమాలు పాటించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.త్రినాద్(నర్సీపట్నం) సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గిడుతూరు, జంగాలపల్లి గ్రామాలలో



విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్బంగా జరిగిన గ్రామసభల్లో డిఇ త్రినాధ్ మాట్లాడుతూ మానవ మనుగడకు విద్యుత్తు ఎంత అవసరమో! దాని వినియోగం పట్ల అంతే అప్రమత్తత అవసరమన్నారు. ప్రధానంగా రైతులు పొలాలలో అమర్చిన పంపుసెట్ల వద్ద విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ విద్యుత్తు వినియోగంపై ప్రతి ఒక్క వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ ను ప్రతి వినియోగదారుడు సోలార్ ద్వారా పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీతో ప్రతి వినియోగదారుడు ముందుకు వచ్చి సోలార్ ఏర్పాటు చేసుకోవాలని డి ఇ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యుత్ ఏఈ బాలకృష్ణ, గిడుతూరు సభలో పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీరంరెడ్డి వెంకట నాగ చినబాబు, గిడుతూరు, బయ్యవరం సర్పంచులు, గ్రామ పెద్దలు మూకల బాలకృష్ణ, లాలం వెంకటరమణ,దొరబాబు పాల్గొనగా,జంగాలపల్లిలో గ్రామ పెద్దలు అల్లు అప్పలనాయుడు, సింగంపల్లి వెంకటరమణ, నర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెరగాలి: ఎస్పీ సిన్హా

**గొలుగొండ జనవరి 7, ప్రభాతవార్త** సిబ్బందిలో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందాలని ఇందుకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్ పి తుహిన్ సిన్హా అన్నారు. నర్సీపట్నం సర్కిల్లో గల గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్లను ఎస్పి సందర్శించారు. ఈ సందర్భంగా



సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. ఆధునిక యుగంలో సిబ్బంది మొత్తం కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం అనువైన శిక్షణను కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అలాగే గంజాయి తరలింపు పై పూర్తి నిగా ఉంచామని ఎందుకు గుర్తించిన రహదారులపై ప్రతినిత్యం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. సిబ్బంది తాము నిర్వహించే విధుల్లో అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. వాహనాలు తనిఖీలు ఇతర అంశాల్లో పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి,మహిళల రక్షణ కోసం రూపొందించిన ఖశక్తి యాప్‌ఖి విస్తృత ప్రచారం జరగాలన్నారు. అలాగే ఇతర మహిళా చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నేర నియంత్రణలో భాగంగా గ్రామాలు, ప్రధాన కూడళ్ళు జంక్షన్ ల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.
అనంతరం భీమవరం చెక్ పోస్టును సందర్శి

## ఈ ఆఫీస్ విధానంపై సిబ్బందికి శిక్షణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా పోలీసు సిబ్బందికి ఈ ఆఫీస్ విధానంపై డిజిటల్ గవర్నెన్స్‌తో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం పనిచేసేటట్లు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో నిర్వహించారు జిల్లా పోలీస్ శాఖలో పారదర్శకతను పెంచడానికి పరిపాలనను



వేగవంతం చేయడానికి అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకుఅనకాపల్లి పట్టణంలోని రోటరీ క్లబ్‌లో ˇఈఆఫీస్ శిక్షణ కార్యక్రమంలో పలు మెలకువలను తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలీస్ శాఖలో పూర్తిస్థాయిలో డిజిటల్ ఫైల్ ప్రాసెసింగ్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ కోర్ టీమ్ ద్వారా సిబ్బందికి ఫైళ్ల నిర్వహణ, డిజిటల్ సంతకాలు ,ఆన్‌లైన్ కరస్పాండెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, ఐటీ టీమ్ సభ్యులు, జిల్లాలోని వివిధ విభాగాల పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీవో

**గొలుగొండ జనవరి 7, ప్రభాతవార్త** మండలంలో స్పెషల్ డ్రైవ్‌గా నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాలను వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. చోద్యం లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గత మూడు రోజులుగా నిర్వహించడం జరుగుతున్న ఆధార్ క్యాంపులు



ఈనెల 8న కొత్త మల్లంపేట, 9న మండల కేంద్రం గొలుగొండలో కొనసాగుతుందన్నారు. ఆధార్ లో నమోదైన లోపాలను సరి చేసుకోవడమే కాకుండా ఐదేళ్ల నిండిన పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్ గ్రేడ్ చేయడం కూడా జరుగుతుంది అన్నారు. మన మండలం నకు మరో 3 కిట్లు సాంకేతిక ఇబ్బందులు వల్ల అందుబాటులోకి రాలేదని తెలిపారు. ఈ కిట్లు అందుబాటులోకి వచ్చిన వెంటనే మండలంలో అన్ని పంచాయతీలకు విస్తరించేలా తగుచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## హోంమంత్రి అనిత సొంత నిధులతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**- హర్షణీయం జనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి**

**పాయకరావుపేట, జనవరి 7,ప్రభాతవార్త** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తన సొంత నిధులతో పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ హర్షనీయమని జనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని గుంటపల్లి గ్రామంలో గల 42 మంది విద్యార్థులకు సైకిళ్ళను అందచేశారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ నియోజకవ ర్గఇన్చార్జి గెడ్డం బుజ్జి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం హోం మంత్రి అనిత సొంత నిధులతో అందజేసిన సైకిళ్ళను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని




విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో గుంటపల్లి సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు,విశాఖ అనకాపల్లి ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గా రావు, సుంకర సూరిబాబు, కక్కల శ్రీను,రెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగం సీతారామమూర్తి, ప్రధానోపాధ్యాయులు జి.రామారావు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు అందక రెండు నెలలుగా పస్తులు

*శానిటేషన్ వర్కర్లు.. పండక్కి పస్తులేనా.... జీతాలు అడుగుతుంటే టెక్నికల్ సమస్య అంటున్నారు....*

**ఎలమంచిలి, జనవరి 7, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ కార్మికులు నాన్ శానిటేషన్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు అందగా నానా అవస్థలు పడుతున్నారు. ఇంటిల్లపాది పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ వర్కర్లు 90 మంది ఉండగా, వాటర్ సప్లై సంబంధించిన కార్మికులు 30 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ జీతభత్యాలు మీద ఆధారపడి కుటుంబ చేస్తున్నారు. గత రెండు నెలలుగా వీరికి జీతాలు అందగా ఇబ్బందులు గురవుతున్నారు. దీనిపై శానిటేషన్ వర్కర్లు అధికారులు సంప్రదించగా టెక్నికల్ సమస్య కారణంగా జీతాలు రావటం లేదంటూ చెబుతున్నారు. పండగ రోజుల కైనా జీతాలు అందినా అని ఎదురుచూస్తున్నామంటూ కార్మికులు ఆశగా చూస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పండగ సమయంలో కైనా జీతాలు పడేటట్లు చూడాలని అధికారులను కార్మికులు వేడుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులకు





సచివాలయ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు పడుతుండగా, శానిటేషన్ కార్మికులకు, వాటర్ సప్లై కార్మికులకు జీతాల అండగా అవస్థలు పడుతున్న అధికారులు మాత్రం టెక్నికల్ సమస్య అంటూ మాటలు దాటవేస్తున్నారని వాపోయారు. ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపాలిటీ శానిటేషన్ కార్మికులు వాటర్ సప్లై కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని కార్మికులు వేడుకుంటున్నారు. రెండు నెలలుగా కార్మికులకు జీతాలు అందని విషయాన్ని చరవాణి లో మున్సిపల్ అధికారులను సంప్రదించగా రెండు రోజుల్లో జీతాలు పడతాయి అంటూ సమాచారాన్ని ఇచ్చారు. క్రిందటి నెలలో టెక్నికల్ సమస్య రావడంతో ఆ సమస్యను పూర్తిచేసి బుధవారం బిల్లులు పెట్టామని రెండు నెలలకు సంబంధించిన జీతాలు పడతాయని తెలిపారు.

## విద్యార్థులూ..ఇష్టపడి చదవాలి: చైతన్య

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మార్చినెలలో జరుగబోయే పద వ తరగతి విద్యార్థులు అందరూ ఇష్టపడి చదవి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిని చైతన్య అన్నారు. బుధవారం మండలంలో జానకయ్యపేట హైస్కూలును జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఆమె సందర్శించారు. పదవ తరగతి



విద్యార్థులు తో మాట్లాడారు విద్యార్థులను రైజింగ్ స్టార్ షైనింగ్ స్టార్ లుగా విభజించిన విషయాన్ని హెచ్ ఎం బషీర్ ఆమెకు తెలియజేశారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు పట్ల విద్యార్థులందరూ భయాన్ని వీడాలని, సమయం తక్కువగా ఉన్న కారణంగా మరింత కృషి చేసి చదవాలని అన్నారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ లో అంశాలను విద్యార్థులను అడుగగా వారి నుండి చక్కగా సమాధానాలు చెప్పడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. మద్యాహ్న భోజన పథకమును పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

## వైభవంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**మాకవరపాలెం జనవరి 7 ప్రభాతవార్త**

మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల 33వ వార్షికోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రిన్సిపల్ భారతశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సంస్కృతిని ప్రతిబింబించేలా చేపట్టిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈసందర్బంగా జరిగిన



కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.భారతశ్రీ మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించడం శుభ పరిణామ అన్నారు. మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల 33వ వార్షికోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు అలరించిన పలు సాంస్క ృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రస్తుత విద్యార్థుల ఆలోచనలో మార్పుకు నిదర్శనం అన్నారు. మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 108 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 53మంది కళాశాలలో చదువుతున్నట్లు తెలిపారు. 33వసంతాలు పూర్తి చేసుకున్న జూనియర్ కళాశాల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో కళాశాల మౌలిక వసతులతో సర్వాంగ సుందరంగా పనులు జరుగుతున్నాయి అన్నారు. విద్యార్థులకు అవసరమైన మినరల్ వాటర్,(శుద్ధ మంచినీరు), సాంస్కృతిక కళావేదిక(స్టేజి),కళాశాల చుట్టూరా రక్షిత గోడ(ప్రహరీ) నిర్మాణం తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చదువు కునేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పనతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యార్థులకు అవసరమైన తర్ఫీదు సకాలంలో అందజేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల వైస్.ప్రిన్సిపల్ కె.సుందర్ రావు, అధ్యాపకులు త్రిమూర్తులు, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపవిద్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉప విద్యాశాఖాధికారి పొన్నాడ అప్పారావు ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ముందుగా పదోతరగతికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, విద్యాశక్తి



కార్యక్రమం మొదలైన విషయాలపై సమీక్ష జరిపారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అందరూ చదవాలని, ఉదయం త్వరగా లేచి చదవమని విద్యార్థులకు సూచించారు ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యానికి అనుగుణంగా ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులు కూడా అందుకు సహకరించాలని కోరారు ఆయనతో పాటు మండల నోడల్ హెచ్‌యం వేమగిరి నూకరాజు, విద్యాశాఖాధికారి నాగన్న దొర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ, ఆంగ్ల ఉపాధ్యాయులు వై.వి.రమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట రహదారి మార్గం లో అక్రమంగా సముద్రపు ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వచ్చిన సమాచారం మేరకు సీఐ జూరెడ్డి మురళి నేతృత్వంలో ఎస్సై సన్నీ బాబు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లు పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను మైనింగ్ అధికారులకు అప్పచెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై సన్నీ బాబు మాట్లాడుతూ నక్కపల్లి మండల



పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక గ్రావెల్ తరలించాలని చూసిన క్షమించేది లేదని అటువంటి రవాణాకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు తప్పు అని, ఏ ఒక్కరిని క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ విధంగా అక్రమ రవాణా చేస్తున్న వారి విషయంలో ప్రత్యేకంగా పెట్టమని గ్రామాల్లో ప్రజలు కూడా పోలీసులకు అక్రమ వ్యాపారాలకు పాల్పడిన వారి సమాచారం అందజేయాలని కోరారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## జంపపాలెం కొత్తలి గ్రామాలలో పర్యటించిన ఎంపీపీ రాజాన శేషు..

**ఎలమంచిలి,జనవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని జంపపాలెం, కొత్తలి పేరంటాలపాలెం గ్రామాలలో బుధవారం ఎంపీపీ రాజాన శేషు పర్యటించారు. ఈ సందర్భంగా జంపపాలెం గ్రామంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం కొత్తది పంచాయతీలో పేరంటాలపాలెం మండల ప్రజా పరిషత్ పాఠశాలను



సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన తదితర అంశాలను గురించి చర్చించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బాగుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం బాగుందని ఎంపీపీ రాజాన శేషు కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిలపరిశెట్టి ఉమా గణేష్, సర్పంచ్ నాయుడు, జనసేన నాయకులు ఎల్లపు సతీష్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రూ 10 లక్షలతో కోనేరు గట్టు అభివృద్ధికి ఎమ్మెల్యే కొణతాల శంకుస్థాపన

**కసింకోట, జనవరి 7, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కసింకోట కోనేరు గట్టును అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఈ ప్రాంత గ్రామ పెద్దలు, మహిళలతో మాట్లాడారు. 10 లక్షల రూపాయలతో కోనేరు గట్టును అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. చుట్టూ వాకింగ్ ట్రాక్ తయారుచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.



చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట సామాగ్రి, ఒక జిమ్మును ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. దీనిపై స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తున్న ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. ముందుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం గోమాతకు పచ్చగడ్డి తినిపించారు. గోకులం షెడ్డులో ఏ విధంగా ఉపయోగపడుతుందని అక్కడున్న రైతును అడుగగా కూటమి ప్రభుత్వంలో గోకుల్ షెడ్యూల్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడి మణికుమార్, ఏపీవో శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రశేఖర రావు, కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. కసింకోట ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల రామకృ ష్ణ కసింకోటలో మరమ్మతులు పనులు జరుగుతున్న ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించారు 90 పూర్తయిన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇప్పటికే అధ్వానంగా ఉన్న రోడ్డును తొలగించి లక్షలాది రూపాయలతో సిమెంటు రోడ్డు ను నిర్మించడం జరిగిందన్నారు. బాత్రూం సదుపాయాలను ప్రయాణికులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ పనులు నాణ్యతతో చేపట్టాలని నాణ్యత లోపం ఉంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం మండల పరిషత్తు లో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్తు ప్రాంగణంలో శిధిలావస్థకు చేరుకున్న భవనాలను పరిశీలించారు. ఆయన వెంట పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అనుమతులు లేని రోడ్డు నిర్మాణ పనులు..

**- 40 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు**

**ఎలమంచిలి, జనవరి 7, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం గ్రామంలో కొండ వారున ఆనుకుని సుమారు 7 ఎకరాల్లో లేఅవుట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన రోడ్డు వెళ్లడానికి కొత్త ఎర్రవరం గ్రామం నుండి రోడ్డు అవసరమున్నది కానీ ఈ రోడ్డు చిన్నదిగా ఉండడంతో సుమారు 40 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు సాగిస్తున్నారు. దీనికి సంబంధించి 40 అడుగుల



వెడల్పుతో రోడ్డు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించగా అది వి ఎం ఆర్ డి ఏ అనుమతులు ఇస్తాయని ఆ అనుమతులు ఇచ్చిన తర్వాత మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ని సంప్రదిస్తారని అప్పుడు ఏమైనా లోపాలు ఉన్నచో వాటి మీద చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ రోడ్డు నిర్మాణం జరిగిన తర్వాత ఇంకేమి చర్యలు తీసుకుంటారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొందరు నాయకుల అండదండలతోటే ఇదంతా జరుగుతుందంటూ వినికిడి.ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## ఇళయరాజా సంగీత కార్యక్రమానికి నక్కపల్లి మ్యూజికల్ టీం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

బెంగళూరులో ఈ నెల ఏడో తేదీన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ కర్ణాటక కు చెందిన ఇంటర్ సింగర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ,ప్రముఖ సంగీత గాయకులు డాక్టర్ ఇళయరాజా పాల్గొంటున్నారు. ఆయన పాల్గొనే సంగీత కచారి కి మండలంలోని నక్కపల్లి పట్టణానికి చెందిన గురుమూర్తి బ్యాండ్ పార్టీ టీం కి చోటు దక్కింది.! ఈ మేరకు గురుమూర్తి కుమారుడు ఉప్పలపు శివ, శ్రీనివాసరావులు సారథ్యంలో టీం సభ్యులు బెంగళూరుకు నక్కపల్లి నుంచి బయలుదేరి వెళ్లారు. ఇటువంటి అవకాశం గ్రామీణ ప్రాంతమైన నక్కపల్లి ప్రాంతానికి దక్కడం ఎంతో సంతోషంగా ఉందని శివ ఆనందం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం..

**- రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ..**

**- శాసన సభ్యులు కొణతాల రామకృ ష్ణమాజీ శాసనసభ్యులు..పీలా గోవింద సత్యనారాయణ**

**కశింకోట, జనవరి 7, ప్రభాతవార్త;**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తామని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. బుధవారం జరిగిన కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారుల సమక్షంలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసే కేంద్రం ప్రారంభించారు. రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో రైతులకు నూతన భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎన్ ఆర్ జి ఎస్ డోమా అధికారుల సమక్షంలో కశింకోట మండలంలో 54 గోకుల షెడ్లు నిర్మాణం లో



భాగంగా కశింకోట గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్ రామకృష్ణ ప్రారంభించారు. కొన్ని సంవత్సరాల గా అభివృద్ధి నోచుకోలేని, కోనేటికి కూటమి ప్రభుత్వం ఎన్ ఆర్ జి ఎస్ డోమా అధికారుల సమక్షంలో సుమారు 10 లక్షల రూపాయలతో అమృత్ సరోవర్ ట్యాంక్ నిర్మాణమునకు భూమి పూజ చేశారు. కోనేటి సమీపంలో జిమ్ యోగ తదితర క్రీడలకు నిర్ణయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతుల వద్దకే వెళ్లి ఉచితంగా భూమి పాస్ పుస్తకాలను అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, జగన్ రెడ్డి పాలెం లో వైకాపా నాయకులు లక్షలాది ఎకరాల పేదల భూములు స్వాహా చేశారు అన్నారు. తల్లిదండ్రులు వారసత్వంగా ఇచ్చిన, కష్టపడిన, కొన్న, పేదల భూ పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటో వేయడం మూర్ఖత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, కాంద్రేగుల సతీష్, తెగడ టీడీపీ నాయకులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# ఎల్‌టిపిలే కింగ్ మేకర్లు..

*ఇరుకు సందుల్లో బహుళ అంతస్తు భవనాల నిర్మాణాలు.. ప్రమాదం సంభవిస్తే ఎవరిది బాధ్యత... : పట్టణ ప్రణాళిక నిబంధనలు బేకాతరు*

**ఎలమంచిలి, జనవరి 7, ప్రభాతవార్త**

పట్టణంలో టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలి బహు భిన్నముగా ఉంది. పట్టణ ప్రణాళిక నిబంధనలు బేఖాతరు చేస్తూ ఇరుకు సందుల్లోనైనా బహుళ అంతస్తు భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారు. మున్సిపల్ పరిధి పట్టణంలో పలు వార్డులో ఇరుకు సందులలో బహుళ అంతస్తు నిర్మాణాలు జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ కి విరుద్ధంగా ఈ నిర్మాణాలు సాగుతున్న సరే వీటి పట్ల అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఒక ఇంటి ప్లాన్ పై ఒక నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ రెండు ప్లాన్లు పెట్టి ఉన్న రెండు ప్లాన్లు కలిపి నిర్మాణాలు జరుగుతున్నాయి. పట్టణ ప్రణాళిక నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించకపోయినప్పటికీ అధికార రాజకీయ అండ దండలు చూసుకుని ప్రధాన రోడ్డు పక్కనే ఈ తరహా నిర్మాణాలు చేపడుతున్నారు. ధనవంతులు రాజకీయ అండదండలు ఉన్నవారు నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నిర్మాణాలు చేపడుతున్న సరే టౌన్ ప్లానింగ్ అధికారులు అటుగా చూసిన పాపానికి పోలేదు. సామాన్యులు మధ్యతరగతి వారు చిన్నపాటి నూతన గృహ నిర్మాణ పనులు నిర్మిస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆగమేఘాలు మీద నిర్మాణ పనుల వద్దకు చేరుకొని నిబంధనలు పేరుతో జులుం




ప్రదర్శిస్తున్న సందర్భాలు లేకపోలేదు. వీరిని నిబంధనలు సాకు చూపి మున్సిపల్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పించేస్తున్నారు. కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోవడమే తప్ప ప్లాన్ అనుమతులు పొందడం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితులు నెలకున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్దకు నేరుగా వెళ్లకుండా టౌన్ ప్లానింగ్ సంబంధించిన ఎల్టిపీలు గృహ నిర్మాణం చేసేవారు వీరిని సంప్రదించి వీధి ద్వారానే ప్లానింగ్ అనుమతులు పొందడానికి ఆన్లైన్లో పత్రాలను దాఖలు చేస్తున్నారు. ఎల్ టి పి లు ఎంత రుసుము చెబితే అంత రుసుము చెల్లించాలి తప్ప ఎంత ఎందుకు అని వారిని అడగడానికి కూడా ఆస్కారం లేకుండా పోతుందని కొత్తగా గృహ నిర్మాణం చేపట్టేవారు అంటున్నారు. ఎల్టిపిలు చెప్పిన దానికి అంగీకరించకుంటే లేనిపోని కొర్రీలు పెట్టి ఆటంకాలు సృష్టించే విధంగా పావులు కదుపుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ టౌన్ ప్లానింగ్ లోని ఎన్నో మార్పులను తీసుకువచ్చింది. మున్సిపాలిటీలోని ఎల్టిపిలే టౌన్ ప్లానింగ్ ముఖ్య సూత్రధారులుగా ఉన్నారు. వీరి అనుమతులు పొందిన తర్వాతే నూతన నిర్మాణాలు చేపట్టే పరిస్థితి ఏర్పడింది. ఒకరిద్దరు ఎల్టిపీలు ప్లాన్ అధికారులను సంప్రదించగా ప్రస్తుతం ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ఎల్టిపిలకే అవకాశం ఇచ్చిందని వారు ప్లాన్ పెట్టారు అనుకుంటున్నామే తప్ప పెట్టకుండా నిర్మాణాలు జరుగుతున్న విషయం మాకు తెలియదని అంటున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు తక్షణం స్పందించి సామాన్యులు మధ్యతరగతి గృహ నిర్మాణాలను నిర్మించే వారికి అండగా నిలవాలని కోరుతున్నారు.

## సస్యరక్షణ చర్యలతో అపరాల సాగు

**మాకవరపాలెం జనవరి 7 ప్రభాతవార్త :**

అపరాల సాగులో అధిక దిగుబడి సాధించేందుకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి డి.అప్పారావు అన్నారు. ఈమేరకు బుధవారం మండలంలోని జి.కోడూరు,రాచపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికే వేసినటువంటి అపరాల సాగులో నాలుగు ఆకులు వచ్చిన పంటలో సస్యరక్షణ చర్యల కింద క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలన్నారు. క్లోరి పైరిపాస్ 2 ఎం.ఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు. ఎరువులు యాజమాన్యంలో భాగంగా నీటిలో కరిగే ఎరువులు అయిన, 19 1919 లేదా మల్టీకే ఎకరానికి ఒక కేజీ నుంచి రెండు కేజీలు 200 లీటర్ల నీటిలో కలిపి 30 రోజులకు ఒకసారి, 45నుంచి 50 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలి అన్నారు. అదే విధంగా వేరుశనగ పంటలో ఊడలు దిగే సమయంలో తప్పనిసరిగా 200 కిలోలు జిప్సం వేసుకోవాలన్నారు. దీనివలన గింజలు సైజు పెరిగి నూనె శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జి.కోడూరు రాచపల్లి రైతులు పాల్గొన్నారు జి.కోడూరు రాచపల్లి రైతులు పాల్గొన్నారు.

## విజన్ 2047పై శిక్షణ

**గొలుగొండ జనవరి 7, ప్రభాతవార్త**

వచ్చే ఐదు ఏళ్లలో గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి ప్రణాళిక పై విజన్ 2047 పై స్థానిక ఐకెపి కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఏపీఎం కరుణానిధి ఆధ్వర్యంలో విజన్ బిల్డప్2 పై శిక్షణ లో సీసీ సభ్యులకు శిక్షణ ఇస్తూ గ్రామస్థాయిలో ఎంత మేర మౌలిక వసతులు అవసరమె ప్రణాళికలు రచించే విధంగా ఈ శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వ్యాపార అనుబంధ కార్యక్రమాలు, కుటుంబాల అభివృద్ధి, సభ్యుల అవసరాలకు అనువైన వసతులు గుర్తింపు పై అవగాహన పెంచుతున్నారు. ఈ శిక్షణ అనంతరం తగిన ప్రణాళికలు రూపొందించి తద్వారా ప్రణాళికాబద్ధంగా అమలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, అకౌంటెంట్లు అనుబంధ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాల పంపిణీ

**- ఎన్డీఏ కూటమికే సాధ్యంజనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి**

**పాయకరావుపేట, జనవరి 7, ప్రభాతవార్త**

రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాల పంపిణీ ఒక్క ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సాధ్యమని జనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు. మండలంలోని గుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి గెడ్డం బుజ్జి గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు సహా కూటమి నాయకులతో కలిసి ఆ గ్రామంలోని 20 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,కూటమి పార్టీల నాయకులు కక్కలశ్రీను,సుంకర సూరిబాబు,వీఆర్వో కోటేశ్వర రావు సహా రైతులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నర్సీపట్నం,జనవరి 7,ప్రభాతవార్త**

సమాజాభివృద్ధికి విద్యే మూలాధారం అన్న లక్ష్యంతో జనసేన పార్టీ నర్సీపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంలో కీలక సేవా కార్యక్రమం నిర్వహించారు.పదో తరగతి చదువుతున్న విద్యార్థులు,విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ను జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ తన సొంత నిధులతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టిన అల్లాడ సురేష్, ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూపార్టీ ఆశయాలకు అనుగుణంగా అల్లాడ సురేష్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారని అన్నారు. విద్యార్థుల కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.విద్యతోనే పేద కుటుంబాల భవిష్యత్తు మారుతుందని, అందుకే జనసేన పార్టీ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ పంచాద హరినాథ్, స్థానిక జనసేన నాయకులు,కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాయకులు

**నర్సీపట్నం,జనవరి 7,ప్రభాతవార్త**

నాతవరంలో బుధవారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ఎం. ఎస్. శ్రీనివాస్, ఏపిఒ కొండాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రతి పల్లెకు అభివృద్ధి దిశగా కొత్త ఊపొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలు మౌలిక వసతులతో మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాతవరం పీఏసీఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, తాండవ డీసీ మెంబర్ పారుపల్లి వరహాలబాబు, తాండవ ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, దాసు, మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శెట్టి సత్యనారాయణ, మాజీ టీడీపీ శ్యా అధ్యక్షులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతామ్మూర్తి, శెట్టి నానాజీ, బంగారు రాఘవ, సుర్ల నాగబాబు, అధ్యక్షులు శీసూరిబాబు, ఇటంశెట్టి సీతారామ్, టెక్నికల్ అసిస్టెంట్లులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నర్సీపట్నం,జనవరి 07,ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు మరియు సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సానుకూలంగా స్పందించాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు నిరుపేదల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి వారికి భరోసా కల్పించాలి. పట్టణంలోని నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించాలని, సాంకేతిక లోపాలు ఉన్న కెమెరాలకు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ను పెంచడం గంజాయి అక్రమ రవాణా, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతర నిఘా ద్వారా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు.ద్వారా నేరాలను అదుపు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని చెప్పారు. ఎస్పీ వెంట సీఐ గఫూర్, ఎస్సైలు ఉమామహేశ్వరరావు, రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలి

**నర్సీపట్నం,జనవరి 7,ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలని జిల్లా ప్రజారవాణాశాఖ అధికారిని ప్రవీణ అన్నారు. బుధవారం డిపో వద్ద గేటు మీటింగ్ ఏర్పాటు చేశారు. డిపో పరిధిలో గతంలో కంటే ప్రమాదాలు సంఖ్య పెరిగిందన్నారు. రోడ్డు భద్రతా చాలా ముఖ్యమనే ఉ ద్దేశ్యంతో ప్రభుత్వం రోడ్డు భాద్యత వారోత్సవాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. దేశంలో గత ఏడాది 1.58 లక్షల మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మరణించారన్నారు. ఆర్టీసికి సంబంధించి 20242025 సంవత్సరంలో 776 ప్రమాదాలు జరిగాయని, 20252026లో 498 ప్రమాదాలు జరిగాయని చెప్పారు. నర్సీపట్నం డిపోకు సంబంధించి గత ఏడాది 4 ప్రమాదాలు ఉంటే, ఈ ఏడాది 12 ప్రమాదాలు జరిగాయన్నారు. కావున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ధీరజ్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం,జనవరి 07,ప్రభాతవార్త**

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం తాడేపల్లిలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నం పార్టీ కార్యక్రమలపై గ్రామ కమిటీ, మండల కమిటీలు 11700లు పైగా వేయడం జరిగిందని, అలాగే డిజిటలైజేషన్ కూడా పూర్తవడం జరిగిందని గణేష్ జగన్ కు వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గం కమిటీలు పూర్తి చేయడంలో స్టేట్ మొదటి స్థానంలో ఉన్నందున జగన్ గణేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కుమారులు ఆదర్శ్, విజయ్ అవినాష్ పాల్గన్నారు.

## ఎఫ్ పి ఓ ద్వారా బియ్యం విక్రయాలు ప్రారంభం

**రాంబిల్లి జనవరి 7 ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి) ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మండల స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎఫ్. పి. ఓ లో ఏర్పాటు చేసింది, ఎస్. హెచ్. జి సంఘంలో సభ్యులుగా ఉన్న వారితో దీన్ని ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు బియ్యం విక్రయాలు చేపట్టింది, స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుల్లో ఆడించగా వచ్చిన బియ్యం విక్రయాలు ప్రారంభించారు, ఎఫ్. పి. ఓ ద్వారా సన్న చిన్న కారు రైతులకు మెరుగైన ధర లభిస్తుందని జెడ్పిటిసి సభ్యుడు దూళి నాగరాజు చెప్పారు, ఎఫ్. పి. ఓ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మండల రెవెన్యూ అధికారి ఏ. శ్రీనివాసరావు మరియు ఎం.పీ.డీ.వో జయమాధవి కోరారు, కేంద్రానికి ప్రభుత్వం రూ 20 లక్షలు నిధులు కేటాయించిందన్నారు, ధాన్యం కొనుగోలు చేసిన రోజే రైతులకు నగదు చెల్లిస్తున్నామని వెలుగు ఏ.పీ.ఓ పద్మ చెప్పారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వి.దిన్నుబాబు, మాజీ సర్పంచులు జీవివి. రమణమూర్తి రాజు (శ్రీను బాబు) లాలం సత్య ప్రసాద్, ఎఫ్. పి. ఓ అధ్యక్షురాలు ఆకుల. పద్మ మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15 కల్లా పార్టీ కమిటీలు పూర్తి చేయాలి

**- ఉగాది నాటికి కార్యకర్తలకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం**

**- మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్**

**కసింకోట, జనవరి 7, ప్రభాతవార్త;**

ఫిబ్రవరి 15 కల్లా వైసీపీ పార్టీ క్షేత్రస్థాయి నుండి, కమిటీలు, అనుబంధం కమిటీలు పూర్తి చేయాలని మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్ నాథ్ అన్నారు. మండలంలోని తేగాడలో గల ఎస్సార్ గార్డెన్లో బుధవారం వైసిపి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడివాడ అమర్నాథ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ,నాయకులు, నియోజవర్గ సమన్వయకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15 నాటికి మెయిన్ కమిటీలు, అనుబంధ కమిటీలు పూర్తి చేయాలన్నారు. ఉగాది నాటికి కార్యకర్తలకు గుర్తింపు కార్డులు, పార్టీ తరపునుండి ఇన్సురెన్స్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రసంగించారు. అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ పార్లమెంటు సభ్యురాలు బివి సత్యవతి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు, పాయకరావుపేట ఇంచార్జ్ కంబాల జోగులు, మాజీ వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, కసింకోట మండలం వైసిపి అధ్యక్షుడు మలసాల కిషోర్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్లమెంటు పరిశీలకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్

**అరకులోయ, జనవరి 7, ప్రభాతవార్త :**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని వసతి గృహాలు అంగన్వాడి కేంద్రాలను బుధవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్ సందర్శించారు. అరకు పర్యటన లో భాగంగా పలు సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, పిడిఎస్ రైస్ గోదాం లను అయన తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా 14 వందల కేజీల బియ్యం అపహరణకు గురైనట్టుగా గుర్తించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టలన్నారు. తనిఖీలో భాగంగా విద్యాశాఖ, బీసీ ఎస్సీ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడి లు మరియు సివిల్ సప్లయిస్, ఫుడ్ ఇన్ సేఫ్టీ లీగల్ మెట్రాలజీ శాఖ ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకోవడం వైసిపి నాయకులకు తగదు

**గూడెం కొత్తవీధి జనవరి 7 (ప్రభాతవార్త)**



జీకే వీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన చామగెడ్డ గ్రామంలో సోమవారం 5వ తారీఖున జరిగిన రెండు బ్రిడ్జిల శంకుస్థాపన కార్యక్రమం లో భాగంగా జీకే వీధి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు వైసీపీ నాయకులకు ఘాటైన సమాధానం ఇవ్వడం జరిగింది. వైసీపీ నాయకులు జికె వీధి మండల ఎంపిపి బోయిని కుమారి అభివృద్ధిని అడ్డుకోవడం అవిశ్వానియంగా ఉన్నదని మండల అధ్యక్షులు కొండలరావు అన్నారు.రెండు పంచాయతీలకు ఆనుకొని ఉన్నా రహదారి బిడ్జిలు కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలనుండి బిడ్జిలు నిర్మించక ,రహదారి సదుపాయం లేక ఆయా ప్రాంతాల గిరిజనులు ఎన్నోకష్టాలు పడుతున్నారని తెలిపారు. గిరిజనుల కష్టలు తెలిసి కూడా వైసీపీ నాయకులు హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేయడం ఎంపిపి కి తగదని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి మూడు రోజులు ముందే ప్రెస్ నోట్ విడుదల చేసామనీ ఇంజనీరింగ్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసమన్నారు. ఎమ్మెల్యే, సర్పంచులు, ఎంపిటిసిలు ప్రొటాకల్ ఉన్నప్పుడు ఎందుకు ప్రజల మధ్యకు వచ్చి శంకుస్థాపన కార్యక్రమనికి హాజరు కాలేక పోయారానీ ప్రశ్నించారు. అభియోగాలు సృష్టించడం వైసిపీ పార్టీ నాయకులకు అలవాటేనని అన్నారు. మీరు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే కద ఎందుకు శంకుస్థాపనకు రాలేదని ప్రశ్నించారు. ప్రెస్ నోట్ విడుదల చేసిన చూసీచూడనట్టు బురద జల్లే అలవాటు ఇంకా పోలేదనీ అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు లేనిపోని నిందాలు మాని అభివృద్ధి పదంలో నడవాలంటూ జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు కొండలరావు,మండల టిడిపి ఉపాధ్యక్షురాలు నాగమణి కోరారు.

## అదుపుతప్పి గొయ్యిలోకి దూసుకెళ్లిన భారీ వాహనం డ్రైవర్ సురక్షితం

**అడ్డతీగల, జనవరి 7, ప్రభాతవార్త**



అడ్డతీగల మండల పరిధిలోని గవరయ్యపేట సమీపంలో భారత్ బెంజ్ భారీ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గొయ్యిలో పడిపోయింది. రాజవొమ్మంగి నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న భారత్ బెంజ్ వాహనం, గవరయ్యపేట వద్దకు రాగానే అదుపుతప్పింది. ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న గొయ్యిలోకి దూసుకెళ్లడంతో వాహనం నిలిచిపోయింది. ప్రమాద తీవ్రతకు వాహనం ముందు భాగం కొంత మేర దెబ్బతింది. ఈ ఘటనలో డ్రైవర్ అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను వాహనం నుండి బయటకు తీసి ప్రాథమిక చికిత్స అందించారు.

## ఘనంగా బాలలపై లైంగిక వేధింపుల నివారణ అవగాహన సదస్సు

**పాడేరు, జనవరి 7, ప్రభాతవార్త:**



చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టడం మనందరి సామాజిక బాధ్యత అని పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అడిషనల్ డి.ఎం.ఇ డాక్టర్ హేమలత దేవి పిలుపునిచ్చారు. బుధవారం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో ఖిచైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ఖి (బాలలపై లైంగిక వేధింపులు) అనే అంశంపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ, బాలలపై లైంగిక వేధింపుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన అంశాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు, విద్యార్థులకు చేరవేసేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ముఖ్య వక్తగా విచ్చేసిన సైకియాట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ.. పిల్లలపై వేధింపుల వల్ల కలిగే మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక మానసిక సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న ఆన్‌లైన్ గ్రూమింగ్ వీడియో గేమ్స్ ప్రభావం మరియు పోక్సో చట్టంపై అందరికీ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. బాధితులకు అండగా నిలవడంలో వివిధ శాఖల బాధ్యతలను ఆయన వివరించారు. ఈ సదస్సులో ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ శారద, విద్యా శాఖ, న్యాయ శాఖ అధికారులు, నైస్ ఫౌండేషన్ మరియు మాస్సీ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మినుము లూరు, ఈదులపాలెం పి.హెచ్.సి సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఈ అంశంపై అవగాహన పొందారు.

## మండల స్థాయి అధికారులు రాని సర్వసభ్య సమావేశాలు ఎందుకు...?

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**




మండల స్థాయి అధికారులు హాజరుకాని మండల పరిషత్ సమావేశాలు ఎందుకంటూ లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ధ్వజమెత్తారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జడ్డంగి పి.హెచ్.సి సేవలను డా. పావని వివరించారు. ఉర్లాకులపాడుకు ఒక ఏఎన్ఎం కావాలని సర్పంచ్ ఆదిరాజు అన్నారు. కొండపల్లి పంచాయతీలో మూడు గ్రామాలకు ఒక ఆశ వర్కర్ ఉందని సర్పంచ్ జగన్నాథం అన్నారు. జిల్లా అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తానని రాజవొమ్మంగి పి. హెచ్. సి డా. సుష్మఅన్నారు. ప్రభుత్వ గృహాలు నిర్మించుకొన్న వారికి బిల్లులు ఇప్పించాలని సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. బిల్లులు పడతాయని ఏఈ శ్రీకాంత్ వివరించారు. 14 మినీ అంగన్వాడీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలుగా మార్పు జరిగి వర్కర్లకు ప్రమోషన్లు ఆర్డర్స్ ఇచ్చామని సిడిపిఓ సుజాత అన్నారు. బోనంగిపాలెం గ్రామానికి మినీ అంగన్వాడీ కేంద్రం కావాలని, దోనెలపాలెం భవనం శిథిలావస్థకు చేరిందని గడుఒకుర్తి సర్పంచ్ అన్నారు. జడ్డంగి, రేవటిపాలెం గ్రామాల్లో భవనాలు పడిపోయేలా ఉన్నాయని జడ్పిటిసి జ్యోతి, సర్పంచ్ కె. మురళీకృష్ణ అన్నారు. బాల్యవివాహాల నివారణకు సహకరించాలని సిడిపివో కోరారు. పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే యూరియా, ఎరువులు, రాయితీలు అని ఏవో చక్రధర్ తెలిపారు. కొత్త పెన్షన్ల పై స్పష్టత ఇవ్వాలని సర్పంచులు కె.మురళీకృష్ణ, టి.ఆదిరాజు కోరారు. ప్రభుత్వం నుండి అనుమతులు రావాలని ఎంపీడీవో అన్నారు. ఆర్అండ్‌బి శాఖ తరపున సిబ్బంది హాజరవ్వడంతో సర్పంచ్ లు రామారావు, కె.మురళీకృష్ణ ఈ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కానెం అచ్చియమ్మ, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు కె.మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, సవి రాల చంద్రుడు, కుంజం జగన్నాథం, లోతా రామారావు, కొండ్ల సూరిబాబు, తొంటా ఆదిరాజు, అధికారులు ఏపీఓ శ్రీనివాస్, ఏపియం రామాంజనేయులు, జిసిసి మేనేజర్ గౌరమ్మ, సిడిపివో సుజాత, ఎంఈఓ లు కె.వి.వి సత్యనారాయణ దొర, టి. సూరయ్య రెడ్డి, ఆర్ఐ శాంతకుమారి, ఏఓ చక్రధర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జంతుగణన కార్యక్రమం..

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**

అటవీ ప్రాంతంలో జంతు గణన కార్యక్రమాన్ని బుధవారం నుండి ప్రారంభించినట్లు రాజవొమ్మంగి రేంజర్ ఉషారాణి తెలిపారు. ప్రతీ నాలుగు సంవత్సరాల కొకసారి ఈ గణన జరుగుతుందన్నారు. ఈ నెల ఏడో తేదీ నుండి 12 తేదీ వరకూ ప్రతీ బీట్ లో ఈ సర్వే చేయనున్నామని అన్నారు. మాంసాహార, శాఖహార జంతువులను సర్వేలో గుర్తించి గణన జరుగుతుందన్నారు. ప్రతీరోజు ఉదయం ఆరు గంటలు నుండి 10 గంటలు వరకూ సుమారు ఐదు కిలో మీటర్లు పరిధిలో జంతువులు కదలికలు, పాదముద్రలు, ఇలా అన్ని పరిశీలన చేసి నమోదు జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో రేంజర్ ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్స్ రాము, హరీఫ్, సుబ్బయ్యమ్మ, అర్జునుడు, బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం టీడీపీ సిద్ధాంతం..

*- మహిళలను అన్ని విధాలుగా ఆదుకున్నది టిడిపి ప్రభుత్వమే.!*

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మత్స్యకారులకు డ్వాక్రా మహిళలకు గృహిణులకు ప్రభుత్వం మంజూరు చేసిన పలు సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు పరికరాలను ఎందుకు చేశారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గం చెందిన టీడీపీ నాయకులు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 8 గ్రామాలకు చెందిన మత్స్యకారులకు 38 ఇంజన్లను సబ్సిడీపై పంపిణీ చేయగా, రూ.14,000 విలువ గల 309 సెల్ ఫోన్లను అంగన్వాడీ టీచర్లకు 200 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పంపిణీ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ,"ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళలను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని, గత ప్రభుత్వంలో "నాడు–నేడు" పేరుతో దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను అన్ని విధాలుగా గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మంత్రి అనిత అనేక పోరాటాలు చేశారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి అనిత సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందించారని తెలిపారు. ఇటీవల డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను మంత్రి ఆధ్వర్యంలో సత్కరించారని, రెండు రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ అందజేశారని పేర్కొన్నారు. మత్స్యకారులకు సబ్సిడీపై ఇంజన్లు,వివిధ పరికరాలు అందజేస్తున్నామని, కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని కొప్పిశెట్టి వెంకటేష్ స్పష్టం చేశారు.మహిళలను గుర్తించిన పార్టీ టీడీపీనేనని, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని పేర్కొన్నారు. పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ మాట్లాడుతూహోం మంత్రి అనితను నియోజకవర్గ ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించెలపు ప్రదీప్, గుర్రం రామకృష్ణ ,కొప్పిశెట్టి బుజ్జి ,డైరెక్టర్ విలియం కేరి, మండల మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం ,గోసల చిన్న తాతారావు ,ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, ఏళ్ల వరహాలు, దార్ల కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మేళ శివరామకృష్ణరాజు తోపాటు పలువురు మత్స్యకారు నాయకులు ఉన్నారు.

## విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం

**ట్రూ డౌన్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**

గరుగుబిల్లి, జనవరి 7, ప్రభాతవార్త

విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరి పాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నదని ఎమ్మెల్యే గారు అన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళానికి గురైందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగమని, అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని మండిపడ్డారు.విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి చరిత్రాత్మక నిర్ణయాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆమె వెల్లడించారు.

## రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు

**కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు నాంది -ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

గరుగుబిల్లి, జనవరి 7, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండల తహసీల్దారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కిన మధు సూదన్ రావు, నాటక రంగ స్టేట్ డైరెక్టర్ అంబటి రాంబాబు, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి, నాయకులు మరడాన తవిటి నాయుడు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు విజయంకుశం, సింహాచలం, పూర్ణచంద్రావు, రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విగ్రహం ప్రతిష్ట కాపాడాలి...

రామభద్రపురం, జనవరి 7, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామంలో లక్షలాది భక్తులు ఈ విగ్రహానికి పూజలు పునస్కారాలు చేసిన ఆ విగ్రహం ప్రతిష్ట కాపాడాలని కోరుకున్నాం. వాళ్లు దుర్మార్గంగా ఈ పనికి కంకణం కట్టారు. హిందూ మతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది అందులో భాగంగా జరిగిన ఈ సంఘటన హిందువు బంధువులందరినీ తీవ్రంగా కలచి వేస్తుంది. గడిచిన 15 సంవత్సరాలుగా ఉన్న శ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి వారి విగ్రహాన్ని నేల కూల్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకుని హిందువుల మనోభావాలను కాపాడాలని బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డా.గిరడ అప్పలస్వామి కోరారు.

## సంస్థల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : ఏపీడి కె.సావిత్రి

రామభద్రపురం, జనవరి 7, ప్రభాతవార్త



సంస్థల బలోపేతమే లక్ష్యంగా సంఘాల సభ్యులు పని చేయాలని ఏపిడి కే.సావిత్రి అన్నారు. స్థానిక మండల సమైక్య కార్యాలయంలో గురువారం షెడ్యూల్ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు కలిసి మండల సమాఖ్యను బలోపేతం చేయాలన్నారు. క్రమం తప్పని పొదుపులు, క్రమం తప్పని తిరిగి చెల్లింపులు సంఘాల బలోపేతానికి తోడ్పడుతాయిన్నారు. ఈ విధానం వల్ల కుటుంబం, గ్రామం కూడా అభివృద్ధి చెందుతాయిన్నారు. డిపిఎం లక్ష్మనాయుడు మాట్లాడుతూ డిజిటల్ ఎంసిపి ద్వారా సభ్యుల అవసరాలు నిమిత్తం కావలసిన పెట్టుబడి సమకూర్చి, ఆర్థికాభివృద్ధికి ఒకరికి ఒకరు తోడ్పడాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం పి.నారాయణరావు, ఏపీఎం (ఐబి) విశ్వేశ్వరరావు, సీసీలు, సిసిఎల్సీలు, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, జనవరి 7, ప్రభాతవార




శిక్షణా కార్యక్రమాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రేఖ సూచించారు. కేంద్ర ప్రభుత్వ పీ.ఎం.ఉషా పథకం లో భాగంగా, జి.ఐ.ఇ.ఐ పథకం ప్రకారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రేఖ అధ్యక్షతన వర్క్ షాప్ బుధవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారికత కల్పించే క్రమంలో, మహిళా విద్యార్థులకు, వారం రోజులు, నెలరోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ల కింద వివిధ కోర్సులలో ట్రైనింగ్లు ఇప్పించడమే వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. టాలీ కోర్సు, ఎంబ్రాయిడరీ కోర్సు వంటి ప్రయోజనాత్మకమైన కోర్సులపై శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సి.హెచ్.కేశవరావు మాట్లాడుతూ ప్రోగ్రాం ప్రత్యేకతలు, ప్రభుత్వ ఉద్దేశం, వారు చేస్తున్న కృషి గురించి వివరించారు. శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.వాసుదేవరావు విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.డి. అప్పారావు, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.జయపాలరావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.పి.రూపవాణి, సీనియర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించిన పిడి సుధారాణి

బలిజిపేట జనవరి 7 ప్రభాతవార్త



బలిజిపేట మండలంలో వెలుగు సమాఖ్య కేంద్రం వద్ద జండర్ రిసోర్స్ సెంటర్‌ను పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి బుధవారం ప్రారంభించారు ఈ కేంద్రం వల్ల వెలుగులో మహిళా విభాగం సంబంధించినటు వంటి సంఘాలు సమయాలను మరియు హాజరుపరచుటకు ముఖ్య కేంద్రముగా ఉంటుందని తెలియజేశారు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కేంద్రంలో వెలుగు ఏపీఎం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి తన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మహిళలు అందరును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమానికి పార్వతిపురం మన్యం జిల్లా డీపీఎం జై శ్రీ, వెలుగు సీసీలు ఓబీలు వీవైఏలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పుస్తకాలు పంపిణీ రైతులకు వరం : టిడిపి అధ్యక్షులు యుగంధర్

పాచిపెంట జనవరి 7 ప్రభాతవార్త



కూటం ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నూతనంగా ఈ సర్వే చేసి పాసు పుస్తకాల్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించి రాజీముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు మండల టిడిపి అధ్యక్షులు గూడెం యుగంధర్ అన్నారు. మండలంలో ఈనెల రెండో తేదీ నుండి 9వ తేదీ వరకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండలంలో బుధవారం పాంచాలి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ చేతుల మీదుగా గ్రామస్తులకు పాస్ పుస్తకాలు పంపిణీ పాంచాల్లో 921పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్టు డిప్యూటీ తహసిల్దార్ రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణ వీఆర్వో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్స్ చట్టంపై శక్తి టీం విద్యార్థులకు అవగాహన

కురుపాం జనవరి 7 ప్రభాతవార్త



ఫోక్స్ చట్టంపై పార్వతీపురం శక్తి టీం విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు బుధవారం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. కుమారస్వామి, ఎన్.మురళీకృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు. అలాగే మాన్యం జిల్లా ఎస్పీ ఎస్వి మాధవ రెడ్డి, ఐపిఎస్ సబ్ డివిజనల్ నోడల్ ఆఫీసర్ మణీషా వంగలరెడ్డి ఐపిఎస్ ఆదేశాలు, ఆధ్వర్యంలో శక్తి టీమ్ కళాశాలలు, పాఠశాలలు, ప్రజా ప్రదేశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ కార్యక్రమంలో మా శక్తి టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు, శక్తి యాప్ వినియోగం, పోక్సో చట్టం, మహిళా సాధికారత, మహిళా హక్కులు, చట్టాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, జీవన నైపుణ్యాల సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతల గురించి విద్యార్థులకు వివరించారు.

## రైతుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించే బ్యాలెట్ బాక్స్ టెస్ట్

పాచిపెంట జనవరి 7 ప్రభాతవార్త



పొలంబడి నిర్వహించే గ్రామాలలో 14 వారాలపాటు నిర్వహించే పొలంబడి కార్యక్రమంలో పొలంబడి నిర్వహణకు ముందుగా పంటలను పండించడంలో రైతులకు ఎంత మేర శాస్త్రీయ పరిజ్ఞానం ఉన్నదో తెలుసుకుని 14 వారాల తర్వాత మరల ఎంత మేర అవగాహన పెరిగిందో తెలుసుకోవడానికి బ్యాలెట్ బాక్స్ టెస్ట్ ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు . మండలంలోకోస్ట్ వలస గ్రామంలో రెండవ వారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటలపై ఆశించే పురుగులు తెగుళ్ల ఎరువులు వంటి వాటిపై మేర అవగాహన ఉందో తెలుసుకోవడానికి బ్యాలెట్ బాక్స్ టెస్టును నిర్వహించారు. సర్పంచ్ సీతారామకృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల ప్రకృతి సేద్య క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు

## విద్యార్థులకు దుస్తులు వితరణ..



గజపతినగరం, జనవరి 7, ప్రభాతవార్త

మరుపల్లి ప్రాథమిక పాఠశాలలో (గొల్ల స్ట్రీట్) చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విసినిగిరి బంగార్రాజు బుధవారం నూతన దుస్తులు వితరణ చేశారు. తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన దుస్తులను బుధవారం మండల విద్యాశాఖ అధికారులు ఎస్.విమలమ్మ, బి.సాయిచక్రధర్ చేతులమీదుగా పాఠశాలలో అందజేశారు. బంగారురాజు మాస్టారు మంచి మనసును మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

## కక్ష సాధింపులు మాని అభివృద్ధిపైన దృష్టి సారించండి..

**కూటమి నాయకులకు మాజీ ఎంపీ సూచన..**

చీపురుపల్లి, జనవరి 7, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గంలో కూటమి పాలకులు కక్ష సాధింపు చర్యలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి పైన దృష్టి సారించాలని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సూచించారు. బుధవారం ఆయన చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లిలో నిర్మాణం జరుగుతున్న రైల్వే వంతెనకు ఈ సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే నిధులను మంజూరు చేసామని అన్నారు. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొబ్బరికాయలు కొట్టాం తప్పితే ఇటువంటి ప్రారంభోత్సవాలు రిబ్బన్ కటింగ్ చేయలేదని ఆయన అన్నారు. లేనివి ఉన్నట్లు శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునలు అర్థం లేని ఆరోపణ చేయడం సరికాదన్నారు. అభివృద్ధి పాలన ఏ ప్రభుత్వంలో జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సవాలు విసిరారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి ఇప్పిలి అనంతం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంపీటీసీ గెరిడి రామదాసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలి : డిడిఓ హేమ సుందర్

చీపురుపల్లి, జనవరి 7, ప్రభాతవార్త



రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా ఎరువులను సకాలంలో పంపిణీ చేయాలని చీపురుపల్లి డిడిఓ హేమ సుందర్ అధికారులకు సూచించారు. బుధవారం చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమైన 25 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. తగినంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతుల అవసరాల మేరకు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

## ఎం.వి.జి.ఆర్ కళాశాలలో ఎమర్జింగ్ టెక్నాలజీలపై ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

విజయనగరం, జనవరి 7, ప్రభాతవారన



ఎం.వి.జీ.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ టెక్నాలజీలపై ఆన్లైన్ ఎఫ్.డీ.పీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమం కెమికల్ ఇంజనీరింగ్లో ఆధునిక సాంకేతిక ధోరణులు, భవిష్యత్తు దిశలపై సమగ్ర అవగాహనను అందించడానికి రూపొందించబడింది. విద్యా పరిజ్ఞానం, పారిశ్రామిక పురోగతి మధ్య అంతరాన్ని తగ్గించడం, తద్వారా బోధన, పరిశోధన ఆవిష్కరణ సామర్థ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ డా.పి.శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజల అవసరాలను తీర్చడానికి రసాయన ప్రక్రియల రూపకల్పన అభివృద్ధిలో రసాయన ఇంజనీర్ల ప్రాముఖ్యతను కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.ఎం.సి.శేఖర్ నొక్కి చెప్పారు. డా.పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ సాంకేతికతలు, నియంత్రణ చట్రాలు, స్థిరమైన పర్యావరణ నిర్వహణ పద్ధతుల్లో ఇటీవలి పురోగతులను ప్రముఖంగా ప్రస్తావించారు. శామ్సంగ్ (బెంగళూరు) రీసెర్చ్ చీఫ్ ఇంజనీర్ డా.ఎం.సౌమిత్రి "ఎమర్జింగ్ డిజైన్ సిమ్యులేషన్ టూల్స్ ఫర్ కెమికల్ ఇంజనీర్స్" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ.ఐ.ఎల్ (న్యూఢిల్లీ) మేనేజర్ జి.వెంకట శ్రీను "అమైన్ ప్యూరిఫికేషన్ సిస్టమ్ కాన్సెప్ట్ నుండి కమీషనింగ్ వరకు" అనే అంశంపై వివరించారు. స్థిరమైన అభివృద్ధి వైపు రసాయన ప్రక్రియ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో రసాయన ఇంజనీర్ల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. హెచ్.పీ.సి.ఎల్ (బెంగళూరు) అసిస్టెంట్ మేనేజర్ డా.ఎ.యెర్రయ్య, ఖర్చును తగ్గించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి కొత్త పదార్థాలు శక్తి పరిరక్షణ రంగాలలో తదుపరితరం కెమికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్" అనే అంశంపై వివరించారు. కెమికల్ విభాగం హెచ్.ఓ.డి డా.డి.వెంకట పద్మ, ఎఫ్.డీ.పీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బి.సర్వారావు, కెమికల్ విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అవంతీస్ కళాశాల విద్యార్థి రవికిరణ్‌కి స్వర్ణ పతకం

గరివిడి జనవరి, 7 ప్రభాతవార్త



జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పి.రవి కిరణ్‌కు వేర్వేరు విభాగాల్లో స్వర్ణ, రజిత పతకాలు లభించాయి. రవి కిరణ్‌కు 93 కిలోల విభాగం పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం, డెడ్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం, బెంచ్ ప్రెస్‌లో రజత పతకం లభించాయి. బెంగుళూరులో జరిగిన జాతీయ పోటీల్లో తమ కళాశాల విద్యార్థి రవికిరణ్‌కు బంగారు, వెండి పతకాలు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాలభాస్కరరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్‌కుమార్, వ్యాయామ అధ్యాపకులు సిహెచ్ శంకర్రావు, సి.హెచ్.హేమ, టివి సోంబాబు వివిధ విభాగాధిపతులు విద్యార్థి కిరణ్‌కు అభినందించారు. అకుంఠిత దీక్ష, నిరంతర సాధనతో ఎలాంటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొంటూ ప్రతీ విద్యార్థి క్రీడల్లో రాణించాలని కోరారు. కిరణ్‌కు సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు.. ఉత్కంఠ భరితంగా ఆటలు పోటీలు

గరివిడి జనవరి,7 ప్రభాతవార్త



గరివిడి పశువైద్య కళాశాలలో గత మూడు రోజులుగా సాగుతున్న అంతర్ కళాశాలల ఆటలు సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను మంత్ర ముగ్ధులను చేసాయి. ఉత్కంఠ భరితంగా ఆటలు సాగుతున్నాయి. తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం సౌజన్యంతో గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరిగే అంతర్ కళాశాలల పోటీల్లో తిరుపతి, గన్న వరం, గరివిడి, ప్రొద్దుటూరు, తిరుపతి డైరీ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 530 మంది విద్యార్థులు ఉత్సాహ భరితంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నారు. అంతర్ కళాశాల పోటీలను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను, డాక్టర్ బి.జయచంద్ర(తిరుపతి), డా.వైఆర్ అంబేద్కర్ (గరివిడి), డా. జ్యోతిశ్రీ పర్యవేక్షణలో పోటీలు ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో జరుగుతున్నాయి.

## సచివాలయం రైతు సేవా కేంద్రాలను సందర్శించిన ఐసిడిఎస్ పిడి విమలారాణి

దత్తరాజేరు డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని సచివాలయాలు రైతు సేవా కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి మరియు ఐసిడిఎస్ పిడి టి విమలా రాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మానాపురం టీ బూర్జవలస పోరలి దత్తిరాజేరు సచివాలయాలను సందర్శించి సిబ్బంది పనితీరు, సర్వేలను పర్యవేక్షించారు. యునైటెడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. పోరలీ రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతులకు ఎరువులు పంపిణీ ఏవిధంగా జరుగుతుందని వ్యవసాయ అధికారీ అనురాధను అడిగి తెలుసుకున్నారు.యూరియా ఏ రోజు తీసుకువెళ్లిన రైతులకు ఆరోజే ఆన్లైన్ చేసి పంట నమోదు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

మక్కువ,జనవరి 7 ప్రభాతవార్త




పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధా రాణి జెండర్ రిసోర్స్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. మహిళలు వివిధ సందర్భాలలో వివక్షకు గురైనటువంటి వారు ముందుగా గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకోవాలని లేని పక్షంలో మండల సమీక్షలో జెండర్ రిసోర్స్ సెంటర్ ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఆమె మాట్లాడుతూ జెండర్ రిసోర్స్ కమిటీ ముఖ్య ఉద్దేశం ప్రజలకు చేదోడుగా ఉంటుందని మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఏపీఎం జయ కుమార్, డిపిఎం జయశ్రీ, ఏపిఎం చిన్నతల్లి. మండల సమాఖ్య అధ్యక్షులు కర్ర సోమమ్మ సిబ్బంది పాల్గొన్నారు

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 7 రోజులు జైలు .. 10 వేల జరిమానా

లక్కవరపుకోట, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని సంత పేట జంక్షన్ వద్ద వాహనాలు తనికి సందర్భంగా వేరు వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి వాహనం నడుపుతునట్లు అనుమానం రాగా ఎస్ ఐ నవీన్ పడాల్ వారికీ బ్రీత్ అన లైజర్ టెస్ట్ నిర్వహించగా మోతాదుకు మించి ఆల్కహాల్ రిజల్ట్స్ రావడం జరిగింది అని దీనితో ఇద్దరి పై కేసు నమోదు చేసి కొత్త వలస కోర్టులో హాజరు పరచగా అభియోగం నిర్ధారణ కావడంతో నంబారు సుదీర్ గొల్లల పాలెం కొత్త వలస మండలం గండి బోయిన దేముడు ఖాసాపేట ఎల్ కోట మండలంకి చెందిన ఇరువురుకి కొత్తవలస కోర్ట్ జడ్జి విజయ్ చందర్ ఒక్కొక్కరికి 7 రోజుల జైలు శిక్ష 10 వేలు జరిమానా విధించడంతో వారిని సబ్ జైలు కి తరలించినట్లు ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్షలు తప్పవు అని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## జిల్లాలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా బియ్యాలవలస : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

కురుపాం, జనవరి 7 ప్రభాతవార్త



కురుపాం మండలంలోని బియ్యాలవలస గ్రామం జిల్లాలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా మారిందని, మన్యంలో ముస్తాబైన తొలి గ్రామంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ప్రశంసించారు. బుధవారం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రభాత విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ, కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశంలో ఒక అద్భుతమైన గ్రామాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని, బియ్యాల వలస ప్రజలు సాకారం చేసి చూపారని కొనియాడారు. గ్రామస్తుల సమష్టి కృషి వల్ల గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇది జిల్లా యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. బియ్యాలవలస గ్రామ అభివృద్ధిని గుర్తించి, రాబోయే గణతంత్ర దినోత్సవం (జనవరి 26) వేడుకల్లో పార్వతీపురంలో జరిగే జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రత్యేక పురస్కారాన్ని అందజేయనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ పువ్వుల లావణ్య,సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరి, తహశీల్దార్ జయ, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ అధికారులు,పాల్గొన్నారు.

## ఎంఈఓ 2గా త్రినాధరావు బాధ్యతలు స్వీకరణ

నెల్లిమర్ల, జనవరి 7, ప్రభాతవార్త



మండల విద్యాశాఖ అధికారి 2గా నియమితులైన మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాధరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఆ స్థానంలో ఉన్న అధికారి జ్ఞాన శంకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవులోనికి వెళ్లడంతో త్రినాధరావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన బుధవారం ఎంఆర్సి కార్యాలయానికి వచ్చి ఎంఈఓ 1 సూర్యనారాయణమూర్తిను కలిసి బాధ్య తలు తీసుకున్నారు. ఎంఈఓ 2గా బాధ్యతలు స్వీకరించిన త్రినాధరావుకు ఎంఈఓ 1తో పాటు ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## కోడూరు టిడిపి నాయకుడు సూర్యనారాయణ అదృశ్యం

**అడపా అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు .. ముమ్మర దర్యాప్తు**

గరివిడి జనవరి,7 ప్రభాతవార్త

మండలంలోని కోడూరుకి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు అడపా సూర్యనారాయణ అదృశ్యమైనట్లు ఆయన భార్య కోడూరు మాజీ సర్పంచ్ అడపా జానకి రమణమ్మ పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ మేరకు గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు మాదిరిగానే బుధవారం ఉదయం వాకింగ్‌కి వెళ్లిన తన భర్త తిరిగి ఇంటికి రాలేదని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమీప ప్రాంతంలో వెతికినప్పటికి ఆచూకీ లభించలేదని జానకి రమణమ్మ పోలీసులకు తెలిపారు. సూర్యనారాయణ అదృశ్యం వార్త కోడూరులో సంచలనమైంది. ఆయనకు ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారా, లేక వ్యక్తిగత సమస్యలు వలన పరారయ్యారా, ఆత్మహత్యకు పాల్పడి ఉంటారా లేక ఎవరైనా హత్యకు పాల్పడి ఉంటారా అనేదానిపై స్థానికంగా చర్చ మొదలైంది. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ, అడపా కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

గజపతినగరం, జనవరి 7 (ప్రభాతవార్త)



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు సాయి శేఖర్ ,సీరవాసు అన్నారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిస కావద్దని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, అనవసరమైన వివాదాల్లో విద్యార్థులు చిక్కుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి లక్ష్యాలు సాధించాలి : జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి

శృంగవరపుకోట,జనవరి7,ప్రభాతవార్త




ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ బి.కనకలక్ష్మి అధ్యక్షతన స్థానిక ఏజీఎల్ ఇంటర్మీడియట్,డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు.అందరూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేడు సమాజంలో డ్రగ్స్ అనేవి చాలా ప్రభావానికి గురిచేస్తున్నాయని తెలిసో తెలియకో వాటి ఉచ్చులో పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అలాగే వారి కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా ఎంతో హాని జరుగుతుందని అందువలన వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ అమృత, ప్రిన్సిపాల్ భవాని, అధ్యాపకుడు అప్పారావు, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బి.వెంకట్రావు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారిపై వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రామభద్రపురం, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం కొట్టక్కి ఎరుకుల పాక వద్ద ఈ ఘటన జరిగి ఆర్టీసీ బస్సు ఢీ కొట్టగ వ్యక్తి చనిపోయినట్లు పోలీస్ వారు చెప్పిరి నిన్నను రాత్రి 10:30కు ఎరుకులు పాక వద్ద పాలవలస సత్యనారాయణ (60) ఏరుకుల కులస్తుదు. మృతుడిని ఆర్టీసీ బస్సు ఢీ కొని తలకు బలమైన గాయం అవ్వగా 108లో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా మెరుగైన సేవలు కొరకు విజయనగరం తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 1:20 నిముషాలకు చనిపోయినట్లు చెప్పిరి మృతుని అన్నయ్య కొడుకు పాలవలస రవణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిరి, కేసు నమోదు ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.



## విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

కురుపాం, జనవరి 7ప్రభాతవార్త

విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించినట్లు వైడిఓ సభ్యులు గీతారాణి తెలిపారు బుధవారం కురుపాం సిఎస్సిలో జరిగిన కార్యక్రమంలో హెల్పింగ్ హెండ్స్ ప్రోగ్రాంకి వచ్చిన విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, సుఖవ్యాధులు పైన టీబీ పైనఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వైడిఓ నెట్ వర్క్ ఓఆర్ సభ్యులు ఏ.గీతా రాణి అధ్వర్యంలో జరిగింది. ఐసీటీసీ కన్సలర్ ఏ మోహన్ రావడ రామభద్రపురం పీహెచ్‌సీ ఆకుల మురళి హస్పాటల్ స్టాఫ్ పాలొగొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ

శృంగవరపుకోట,జనవరి7,ప్రభాతవార్త



విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబును విజయనగరం ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ

పార్వతిపురం, జనవరి6, ప్రభాతవార్త



ఈనెల 9వ తేదీన పట్టణ శివారు నవిరి కాలనీ వై జంక్షన్ వద్ద భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణ నిర్వ హిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు అన్నారు. ప్రధాన నగరాలన్నిటిలోనూ మాజీ ప్రధాని భారతరత్న వాజ్ పేయ్ విగ్రహాలు ఆవిష్కరణలు జరుగుతున్నాయని, ఆ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు, టిడిపి కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీతో నాయకులందరూ కదలి వస్తారని, మన జిల్లా కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణకై, బా.జ.పా. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌తో పాటుగా, జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్వతీపురం సాలూరు పాలకొండ కురుపాం ఎమ్మెల్యేలతో పాటుగా బిజెపి, టిడిపి జనసేన ముఖ్య నాయకులు, హాజరవుతున్నారని తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం కూటమి నాయకులతో కలిసి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్రెడ్డిరవికుమార్, కోలా మధు, సారికి గణేష్, కౌన్సిలర్ బడే గౌరీ నాయుడు, భాను ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను మెరుగుపరిచేలా చర్యలు.. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, జనవరి 7, ప్రభాతవార్త

స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జిల్లా ప్రజా రవాణా సంస్థ అధికారుల తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ పరిశుభ్రతను పాటిస్తూ మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డ్రైవర్ మరియు కండక్టర్ యొక్క ప్రవర్తన, బస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత సీటింగ్ మరియు వెయిటింగ్ ప్రాంతాలు నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం మరియు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, ఆర్టీసీ పరిసరాల్లో గల టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరం ఉన్నచోట అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లకు వెళ్లే దారిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ప్రయాణికులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులతో అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లకు శిక్షణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. స్త్రీ శక్తి అమలులో భాగంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. ఇచ్ఛాపురం బస్ స్టేషన్ కి సంబంధించి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. రోడ్ సేఫ్టీ, పి.జి.ఆర్.ఎస్. కంప్లైంట్స్ తదితర అంశాల గురించి అధికారులను ప్రశ్నించారు. జిల్లా ప్రజా ట్రాన్స్‌పోర్ట్ అధికారి, సి.హెచ్. అప్పలనారాయణ, శ్రీకాకుళం డిపో మేనేజర్లు ఎం.అమర సింహుడు మరియు శర్మ, టెక్కలి డిపో మేనేజర్ శ్రీనివాస్, పలాస డిపో మేనేజర్ నాయుడు, అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ 257 నూతన కార్యవర్గం ఎంపిక



కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏపీటీఎఫ్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య మండల కమిటీ ఎన్నిక కార్యక్రమం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారులుగా కంచిలి ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ చైతన్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీ రామమూర్తిలు వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా బుడ్డెపు కామేశ్వర రెడ్డి, అధ్యక్షులుగా ఆర్.కామరాజు, ఉపాధ్యక్షులు పి.ఈశ్వరరావు, బి.పుణ్యావతి, జనార్దన్ పాణిగ్రాహి, త్రిపాఠి, దేవరాజు, బి.చక్రధర్, ప్రధాన కార్యదర్శిగా కే.షణ్ముఖరావు, కార్యదర్శులుగా జి.సోమేశ్వరరావు, పి.ముకుందరావు, జే.స్వప్న, ప్రమీల కుమారి ప్రాణిగ్రహి, కే.కిరణ్, ఎం.అశోక్‌లు ఎంపికయ్యారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా నఱన్ కుమార్ పండ, సంతోష్ కుమార్ పండ, జి.రోజా, పి.శ్రీరామమూర్తి, ఎస్.చాణక్య, ఎం.రవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.కాంతారావు, మెంబర్స్‌గా చంద్రశేఖర్ పట్నాయక్, కృష్ణారావు, డి.రామారావు ఐటీ సెల్ మెంబర్స్‌గా పి.శ్రీను, ఎల్.లక్ష్మణ, ఎం.తులసిరావు, అకడమిక్ సెల్ మెంబర్‌గా పి.కృష్ణవేణి ఎంపికయ్యారు.

## సివిల్ సప్లై గోదాంలో ఎలుకల బెడద



సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన సీతంపేటలో సివిల్ సప్లై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావసర నిల్వల గోదాంలో ఎలుకలు బెడద తప్పడం లేదు. ఈ గోదాంలో నిల్వ ఉంచిన బియ్యం, నూనె, రాగి పిండి, బెల్లం, పిండి ప్యాకెట్లకు ఎలుకలు తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. దీంతో గోదాం నిర్వాహకులు ఎలుకల బెడద నివారణకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోదాం ద్వారా ప్రతినెలా నిత్యావసర సరుకులు వసతి గృహాలకు, తెల్ల రేషన్ కార్డుదారులకు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. బస్తాలకు కన్నాలు పెట్టడం వలన బియ్యం బస్తాలు కన్నాలను కప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. గోదాం చుట్టూ గడ్డి పొదలు తుప్పలు అధికంగా ఉండడం వలన ఎలకలు ఉండడానికి స్థావరం ఏర్పాటు చేసుకున్నాయి.

## కొనసాగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు



కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

కంచిలి మండలం మఖరాంపురం గ్రామంలో వృక్ష విద్యా సంస్థలు విశాఖ ఫిజిక్స్ వాల సహకారంతో విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు బుధవారం కూడా కొనసాగాయి. మకరాంపురం వి.ఎస్.సి.ఎ మరియు సోంపేట ఎఫ్‌సీసీ జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన సోంపేట జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మఖరాంపురం జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 232, వి.ప్రవీణ్ 70, సాయికుమార్ 58, సాత్విక్ 40 చేశారు. శ్యామ్ రెండు వికెట్లు తీశాడు. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన సోంపేట జట్టు ఐదు వికెట్ల నష్టానికి 148 చేశారు. వెంకి 46 పరుగులు చేయగా ఎస్. శివ రెండు వికెట్లు తీశాడు. దీంతో సోంపేట జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రవీణ్ సాగర్ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమానికి కంచిలి మండలం విద్యాశాఖ అధికారులు ఎస్.శివరాం ప్రసాద్, కే.చిట్టిబాబు, ఏపీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ మర్రిపాటి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. అంపైర్లుగా లోకు, చిరు, స్కోరర్‌గా ప్రసన్న, అభినవ్ వ్యవహరించారు.

## దళిత నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



పాతపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:

దళిత నాయకులు యడ్ల గోపి, బాడాన వెంకటరావులపై పెట్టిన రౌడీషీట్‌ను ఎత్తివేయాలని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక (విదసం) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బోసు వెంకటరావు డిమాండ్ చేశారు. స్థానిక కోర్టు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విదసం సంఘ సభ్యులు పత్రికా సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ తగాదాలో ఫోర్జరీ చేశారంటూ క్రిమినల్ కేసులు పెట్టి దళిత నాయకులు యడ్ల గోపి, బాడాన వెంకటరావులతో సహా మరో నలుగురి మీద పోలీసులు తప్పుడు కేసులు పెట్టారని వారు ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం చాలా దారుణమైన విషయమని, దళితుల సమస్యల మీద పోరాడుతున్న దళిత నాయకుల మీద ఈ కేసులతో పాటు రౌడీషీట్‌ను తెరవడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. దళితులకు అన్యాయం జరిగితే విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక ద్వారా పోరాడుతామన్నారు. అనంతరం విదసం ఐక్యవేదిక 2026 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విదసం సంఘ ఐక్యవేదిక రాష్ట్ర కోకన్వీనర్ ఓంకార్, సహాయ కన్వీనర్లు భాస్కరరావు, ప్రసాద్, గోపి, ఆర్గనైజర్ సెక్రటరీ మోహనరావు, స్థానిక నాయకులు ఉదయ్, మీనా, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వీరఘట్టం వాణిజ్య పరంగా ఎదగాలి : కిమిడి కళావెంకట్రావు



వీరఘట్టం, జనవరి 7 ప్రభాతవార్త :

వాణిజ్యపరంగా వీరఘట్టం అగ్రగామిగా నిలవాలని, ఇందుకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, కిమిడి కళా వెంకటరావు అన్నారు. బుధవారం మండలంలోని నడుకూరు గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వీరఘట్టం మండలం వ్యాపారపరంగా అభివృద్ధి చెందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వీటిని వ్యాపారవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వ్యాపార సంస్థలు, పరిశ్రమలు స్థాపించడం వల్ల ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిసి వస్తాయని ఆయన అన్నారు. అవకాశాలు మెరుగుపడాలంటే ఇటువంటి వ్యాపార సంస్థలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నాగావళి వంతెనపై రాకపోకలు సాగడంతో వంగర మండలం ప్రజలంతా వీరఘట్టం వైపే మొగ్గు చూపుతున్నారని ఆయన చెబుతూ, వ్యాపారులు కూడా సరసమైన ధరలకు సరుకులను విక్రయిస్తే వ్యాపార పరంగా వీరఘట్టం మరింత అభివృద్ధి సాధించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగ నిర్మూలనే దిశగా అడుగులు వేస్తుందని ఇందుకు అందరి సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. మరింత మంది పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని కళావెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ పెట్రోల్ బంకు దిన దినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. పెట్రోల్ బంక్ మేనేజింగ్ పార్టనర్ వెలగాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటరీ టిడిపి పార్టీ అధ్యక్షులు ఎం.తేజావతి, ఏఎంసీ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు పోదిలాపు కృష్ణమూర్తి నాయుడు, వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గొర్లే గౌరు నాయుడు, బి.హరి, మత్స వెంకటరమణ, కర్రి లీలా ప్రసాదరావు, ముద్ద వెంకటరమణ, బొడ్లపాడు మాజీ సర్పంచ్ పొన్నాడ నాగేశ్వరరావు దశమంతపురం మాజీ ఉపసర్పంచ్ కుమారస్వామి తో పాటు జనసేన నాయకులు జనసేన జానీ, సరిపల్లి అచ్యుతరావు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కళావెంకట్రావు, జయకృష్ణలను దుశ్శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## గణతంత్ర దినోత్సవ మండల స్థాయి పాటల పోటీలు : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి



వీరఘట్టం, జనవరి 7 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల స్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి పోటీలు జనవరి 21వ తేదీలోగా ఎం.పి.డి.ఓల ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారితో జిల్లా స్థాయి పోటీలు జనవరి 26 మధ్యాహ్నం నిర్వహించబడతాయని తెలిపారు. పోటీలు రెండు విభాగాల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. స్వీయ రచనలు లేదా ఇతరులు రాసిన కొత్త పాటలు ఒక విభాగం కాగా, పాత రచనలు, పాత పాటలు రెండవ విభాగం కింద పాటలు పాడవచ్చని అన్నారు. అయితే సినిమా పాటలు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసక్తి గల గాయకులు తమ సమీపంలోని ఎంపీడీఓల వద్ద నమోదు చేసుకొని, పోటీల్లో పాల్గొనాలని, ఇందులో అందరూ ఆహ్వానితులే అని కలెక్టర్ వివరించారు.

## ముగిసిన నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం



ఆముదాలవలస, జనవరి 7 (ప్రభాతవార్త)

ఆముదాలవలస అయ్యప్ప స్వామి దేవాలయం లో ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగ మహోత్సవం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, అయ్యప్ప స్వామి ఆలయం అర్చకులు అరవెల్లి భాస్కర్ శర్మ తెలిపారు. బుధవారం ఆముదాలవలస అయ్యప్ప స్వామి సన్నిధానంలో గత ఐదు రోజులుగా నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగ పూజలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల కుజదోషం, కాలసర్ప దోషం, ఏలినాటి శని దోషం తొలగి ఉద్యోగం, సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. బుధవారం ముగింపు అవ్వడంతో జిల్లాలో ఉన్న దంపతులతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో దంపతులు కూర్చొని పూజలు చేశారు. ఈ పూజలను చూడడానికి పట్టణ, గ్రామాల్లో ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. సమావేశంలో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు 50 మంది దంపతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ భార్య మాజీ ఎంపీపీ కూన ప్రమీల, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా, విద్యాసాగర్ పాల్గొన్నారు. వీరితోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ఏడు రోజులు రిమాండ్

సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త :

సీతంపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన సిరిపురపు అనంత్‌కు ఏడు రోజులు రిమాండ్ విధిస్తూ పాలకొండ మేజిస్ట్రేట్ బుధవారం తీర్పు చెప్పినట్లు సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడిపి ప్రమాదాలకు గురికావద్దని మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థి మెరుగుపడాలంటే తల్లిదండ్రులు పాత్ర కీలకం



కవిటి, జనవరి 7 ప్రభాతవార్త

బాల్యం నుండి విద్యార్థి మంచి నడవడికతో చదవాలంటే ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని కళ్యాణి స్కూల్ ఏవో రాణి అన్నారు. బుధవారం ఉదయం ప్రిన్సిపాల్ బిందు మాధవి అధ్యక్షతన కళ్యాణి ఆంగ్ల పాఠశాల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సమయపాలన పాటించి, పాఠశాల రూల్స్‌కు అనుకూలంగా పంపించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థితో తల్లిదండ్రులు ఫ్రెండ్లీ భావంతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎక్కడి మీకు పరంగా చాలా ఆనందంగా ఉంది అని అంటూ భరతనాట్యం, సంగీతం, క్రీడలు పట్ల యాజమాన్యం కొద్దిగా మక్కువ చూపాలని అన్నారు. ఉపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ విద్యార్థుల తల కటింగ్‌తో పాటు క్రమశిక్షణపై తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. విద్యార్థికి సెల్‌ఫోన్‌లకు, టీవీలకు అవకాశం ఉన్న వరకు దూరంగా ఉంచాలని విద్యార్థితో తల్లిదండ్రులు ప్రతిరోజు విద్య పరంగా రెండు గంటలు వారితో ఇంట్రాక్ట్ అయినచో విద్యార్థులు మొత్తంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో మౌళిక సౌకర్యాలు కల్పనపై దృష్టి



సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త:

సీతంపేట ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మరింత సేవలు అందజేయాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం ప్రాంతీయ ఆస్పత్రి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రికి అవసరమైన మౌళిక సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని స్పష్టం చేశారు. ఎక్స్ రే యూనిట్ సిబ్బంది కొరతను తీర్చడానికి ప్రయత్నిస్తానన్నారు. అదే విధంగా ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రం చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏమైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు కమిటీ సభ్యులు జి.రవణమ్మ. ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాధితురాలుకి ఆర్థిక సహాయం చేసిన 'మనబడి'



సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం, పందిగుంట గ్రామానికి చెందిన బొల్ల లక్ష్మణ భార్య బొల్ల వరలక్ష్మి నెల్లూరులో వలస కూలీగా వెళ్లి అక్కడ మిల్లర్ ప్రమాదానికి గురై, చావుబ్రతుకులలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమె చికిత్స కోసం సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. వారిది రెక్కాడితే గాని డొక్క నిండని కుటుంబం. ఆ గ్రామస్తులు డొక్కరి చలపతి ద్వారా విషయం తెలుసుకున్న మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆమె చికిత్స కోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ చేసిన సహాయానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిల అప్పన్న, పాకాల జగదీశ్, చలపతి, మన్మథ, కృష్ణ, అప్పారావు, మణికంఠ, బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంశక్తి సంఘాల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం : వెలుగు ఏపిఎం రవిరాజు



పాతపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:

స్వయంశక్తి సంఘాల బలోపేతానికి ఈనారీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాతపట్నం వెలుగు ఏపిఎం ఎస్.రవిరాజు అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి 10 స్వయంశక్తి సంఘాలకు ఒక లైవ్లీ వుడ్ సిఆర్పి చొప్పున, 25 స్వయం శక్తి సంఘాలు దాటితే మరో ఇద్దరిని అదనంగా నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీరిని స్వయంశక్తి సంఘాల నుంచే నియమించడం జరుగుతుందన్నారు. వీరికి నెలలో సుమారు 510 రోజుల్లోపు పని ఉంటుందని, పని దినాల్లో రోజుకి మూడు వందల రూపాయల వరకు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరు గ్రామ స్థాయిలోని స్వయం శక్తి సంఘాలకు మన డబ్బులు మన లెక్కలు మొబైల్ యాప్‌పై అవగాహన కల్పిస్తారు. ఈ యాప్ ద్వారా సంఘాల యొక్క పొదుపు, అప్పు వివరాలు ఇంటి వద్దనే సంఘ సభ్యులు తెలుసుకోవచ్చును. అలాగే సంఘాల యొక్క పుస్తకాలు రాయడం, డ్వాక్రా రుణాలపై లెక్కలు మరియు అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలు తెలియజేయడం, స్వయం శక్తి సంఘాల సర్వేలను పూర్తి చేయడం, సభ్యుల యొక్క జీవనోపాధి మరియు స్థితిగతులను అధ్యయనం చేసి వారి అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించడం ఈ లైవ్లీ వుడ్ సిఆర్పిల యొక్క ముఖ్య కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. మండలంలోని 1606 స్వయం శక్తి సంఘాలకు అవసరమగు లైవ్లీ వుడ్ సిఆర్పిలను నియమించి ఈనారీ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని రవిరాజు తెలిపారు.

## నగిరి కటకంలో 'పొలం పిలుస్తోంది' అవగాహన సదస్సు



జలుమూరు, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని నగిరి కటకంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఏవో రవికుమార్ ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న వలన కలుగు లాభాలు ఏ విధంగా చేకూరుతాయానే దానిపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్నకు కలుగు అనర్థాలు ఏర్పడితే వాటికి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడితే నిర్మూలించ గలుగుతాయని వివరంగా రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

కోటబొమ్మాళి, జనవరి 7 (ప్రభాతవార్త):

ధాన్యం కొనుగోల్లో రైస్ మిల్లర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా సీడ్స్ డిఎం పి.బాలకృష్ణ అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం మండలంలోని పలు రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలు అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఆయనతో పాటు మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా గురునాథ్ రెడ్డి



రణస్థలం, జనవరి 7 ప్రభాతవార్త :

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా జీరు గురునాథ్ రెడ్డి నియమితులయ్యారు. మండలంలోని నారువ గ్రామానికి చెందిన ఈయన నియామక పత్రాన్ని బుధవారం జిల్లా కేంద్రంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు లక్కోజీ ధర్మారావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పదవిలో నియమించేందుకు కృషి చేసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే ఎన్ఇఆర్ నేతృత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే పార్టీ జిల్లా అధ్యక్షులు తేజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన గురునాథ్ రెడ్డిని ఎచ్చెర్ల నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త:

జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్థానిక మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరాజులు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్‌ఖాన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్లక్ష్యంతో, వేగంగా వాహనాలు నడుపుతున్న వారు ప్రమాదాల గురవుతున్నారని, రహదారి భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా టీనేజర్స్ ఇతరులను ఆకర్షించడానికి ప్రమాదాలతో కూడిన ద్విచక్ర వాహన విన్యాసాలు చేస్తుంటారని, వారు వాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు. జోహార్‌ఖాన్ మాట్లాడుతూ మైనర్లు వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురైన సందర్భంలో తల్లితండ్రులు శిక్షకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని, రహదారి నియమాలపై ఇతరులకు కూడా చైతన్యం కలిగించాలని సూచించారు. రహదారి భద్రత నియమాలను తెలియజేసే చార్ట్‌లను పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ రెడ్డి నియామకంతో పార్టీకి పూర్వ వైభవం



ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త:

సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జిగా నియమితులైన సందర్భంగా ఇచ్ఛాపురం టౌన్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ కార్యాలయంలో సాడి శ్యాంప్రసాద్ రెడ్డిని పూలమాలవేసి నర్తు నరేంద్ర యాదవ్ అభినందనలు తెలియజేసారు. శ్యాంప్రసాద్ రెడ్డి చేత కేక్ కట్ చేపించి అనంతరం నాయకులు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డికి, వై.వీ.సుబ్బారెడ్డికి, కురసాల కన్నబాబు, బొత్స సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా పెద్దలు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సలహాలు సూచనలుతో అన్నివేళలా అండగా ఉంటూ వెన్నంటే ఉండి నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించిన నర్తు నరేంద్రకు అలాగే నాలుగు మండలాల ఎంపీపీలకు, జడ్పీటీసిలకు, మండల పార్టీ అధ్యక్షులకు, మునిసిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లుకు, నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ 15 ఫైనాన్షియల్ నిధులతో ఆంక్షలు పెట్టవద్దు



సరుబుజ్జిలి, జనవరి 7 ప్రభాతవార్త:

మండలంలో గల పంచాయతీల నిధులపై ఆంక్షలు పెట్టవద్దని మండల పంచాయతీల సర్పంచులు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలాల కు చెందిన పంచాయతీ సర్పంచులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు బెండి అప్పలనాయుడు సురవరపు తిరుపతరావు గజ్జన మోహనరావు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులపై అంక్షలు విధించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వెలుగుబుచ్చారు. ఇప్పటికే గ్రామపంచాయతీలోని పలు అభివృద్ధి పనులు నిర్మాణాలు పూర్తి చేసి ఫలు దశల్లో ఉన్నాయని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో పాటు ఇంతవరకు పెట్టుబడి పెట్టిన నిధులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ త్రాగునీటి నిర్వహణ గ్రామ సచివాలయాల నిర్వహణ ఖర్చులు గ్రామ పంచాయతీలకు అధిక భారంగా మారాయన్నారు. అటువంటి పరిస్థితులను అధిగమించి సర్పంచుల పదవీకాలం చివరి దశలో ఉన్న నిధులను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిధుల విడుదల ఆంక్షలను ఎత్తివేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకొని సర్పంచులకు సహకరించాలని ముక్తకంఠంతో కోరారు. సర్పంచులు గోవిందు, కామేశ్వరి, మూడట్ల భద్రమ్మ, బొడ్డేపల్లి చాందిని, వెంకట సూర్య ఎస్.గురువుల నాయుడు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యర్థుల ఇండ్లను రాత్రి సందర్శించిన ఉపాధ్యాయులు



సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

దండుగోపాలపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు పదవ తరగతి విద్యార్థుల ఇండ్లను సందర్శన కార్యక్రమం ఇటీవల ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నాలుగు బృందాలు గా ఏర్పడి దండుగోపాలపురం, వడ్డితాండ్ర, కొత్తూరు, కోటపాడు, చెట్లతాండ్ర, బృందావనం, కాశీపురం, మహాదేవపురము, రెయ్యిపేట గ్రామాలలో గల 78 మంది పదవ తరగతి విద్యార్థుల ఇండ్లను రాత్రి 7 నుండి 9 గంటల వరకు సందర్శించి, విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్ష తేదీలు గురించి పరీక్షల గూర్చి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేస్తూ, అలాగే టీవీ, సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలని చెపుతూ, వారి పిల్లల యొక్క ప్రగతిని మార్కులను తెలియజేస్తూ పిల్లలకు బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని, రాత్రి 10 గంటల వరకు అలాగే వేకువజామున 4 గంటలకు నిద్రలేపి చదివించాలని కోరుచున్నారు. ఈ సందర్శన పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు కొనసాగుతుందని మరియు ఒక్కొక్క ఉపాధ్యాయులు 5గురు విద్యార్థులను దత్తత తీసుకొని వారికి రాత్రి, వేకువజామున ఫోను చేసి చదువుతున్నదీ లేనిదీ గమనిస్తున్నారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమమును మా పాఠశాలలో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమము పట్ల తల్లితండ్రులు, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాల్గొన్నారు.

## వాహన తనిఖీలను నిర్వహించిన ఎస్ఐ మధుసూదనరావు



పాతపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:

పాతపట్నంలో బుధవారం ఎస్ఐ కె.మధుసూదన్ రావు పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలను నిర్వహించారు. హెల్మెట్, ట్రిబుల్ రైడింగ్, లైసెన్స్, వాహన ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన ధృవీకరణ పత్రాలు లేనివారికి చలా నాలు విధించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. బకాయి ఉన్న పెండింగ్ చలానాలను తనిఖీ చేశారు.

## వైయస్సార్ పార్టీని ఒక్కతాటిపైకి తీసుకొస్తా.. సమన్వయకర్త శ్యాంప్రసాద్ రెడ్డి



కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీలో ఎటువంటి గ్రూపులు లేవని పార్టీ నాయకులను, కార్యకర్తలను ఒక్క తాటిపై తీసుకొచ్చి పార్టీని బలోపేతం చేసే బాధ్యత తనదని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమంపబడిన సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం కంచిలి గ్రామంలో మాజీ ఎంపీపీ ప్రస్తుత జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు స్వగృహంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమింపబడిన సాడి శ్యాంప్రసాద్ రెడ్డిని ఇప్పిలి కృష్ణారావు దంపతులు దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీకి ప్రజాభి మానం నిండుగా ఉందని అన్నారు. ముందుగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కంచిలి మండలంలో ఇప్పిలి కృష్ణారావు ఎంతో ప్రజాదారణ ఉన్న వ్యక్తి పార్టీ కోసం రాత్రి పగలు కష్టపడే వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ఎస్ అధ్యక్షులు గుమ్మడి రామదాసు, కొత్తకోట చంద్రశేఖరం, బొగాబెణి ఎంపీటీసీ బొండాడ వైకుంఠరావు, తిరుపతి, డొక్కరి బలరాం దాలయ్య పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, TANKALA GAYATRI DEVI (old name) W/o TANKALA RAMAKRISHNA aged about 34 Years, R/o plot No:12, Dwarakanagar-2, Near Sai Baba Temple, Balaga (urban), Srikakulam Town and Srikakulam District. A.P. State pin- 532001. Shall Henceforth I will be called as GIRADA GAYATHRI DEVI (New Name) for all purpose.

